సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
11 గురువారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08

# వైకాపా పాలనలో కడప నగర అభివృద్ధి అధ్వాన్నం

## టిడిపి అధికారంలోకి మహిళలకు, యువతకు ఉపాధి కల్పన
## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి రెడ్డి



కడప, మేజర్‌న్యూస్ : నగరాన్ని అధ్వాన్న పరిస్థితిలోకి నెట్టింది వైసీపీయే నని, ప్రజలకు నీళ్లు ఇవ్వలేని స్థితికి స్థానిక పాలకులు చేరుకున్నారని కడప అసెంబ్లీ టిడిపి అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి దుయ్యబెట్టారు. 47వ డివిజన్లోని రామలింగ చౌడేశ్వరి దేవి దేవస్థానంలో అమ్మవారికి బుధవారం ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎన్నికల ప్రచారాన్ని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా నిర్వహించారు. డివిజన్‌కు చేరుకున్న మాధవి రెడ్డికి అనూహ్య స్పందన లభించింది. ప్రతి ఇంటికి వెళ్లి బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. తాము అధికారంలోకి రాగానే ముందుగా చేపట్టే కార్యక్రమాల గురించి ఆమె డివిజన్ ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ సమస్యలపై అర్ధరాత్రి తనకు ఫోన్ చేసినా స్పందిస్తానని చెప్పారు. ఒక్కసారి తెలుగుదేశం పార్టీకి అధికారం ఇస్తే, పరిశ్రమలు తీసుకువచ్చి మహిళలకు, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దడమే తన ముఖ్య లక్ష్యమన్నారు. అవగాహనరాహిత్యంతో జగన్ పాలన కొనసాగించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తే, ఆ పార్టీ నేతలు ఐదేళ్లు దోచుకోవడం దాచుకోవడం తోనే పుణ్యకాలం ముగిసిపోయిందన్నారు. ఎన్నికల సమయంలో వారికి ప్రజలు గుర్తుకు వస్తారన్నారు. నీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులు వారికి పట్టలేదన్నారు. రోడ్లు అధ్వానంగా మారిన, మురుగు కాలువలు లేకున్నా పట్టించుకోరని ఆమె మండిపడ్డారు. కడపలో భూ కబ్జాలకు అంతే లేకుండా పోయిందని

4 లో

# ఇస్తే చంద్రబాబు మాట లేదంటే కార్యకర్తల మాట

## విస్తృతంగా బత్యాల ప్రచారం
## టిడిపి తరఫున బరిలో దిగేందుకే ప్రాధాన్యత
## కాదనుకుంటే ఇండిపెండెంట్‌గా రెడీ



అన్నమయ్యజిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: ఇస్తే చంద్రబాబు మాట ప్రకారం రాజంపేటలో టిడిపి గెలుపును బహుమతిగా ఇస్తా, లేదంటే కార్యకర్తలు మాట ప్రకారం బరిలో నిలిచి సత్తా చూపించేందుకు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట టిడిపి ఇన్‌చార్జ్ భత్యాల చెంగల్ రాయుడు సిద్ధమవుతున్నారనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలోని తన అనుచరులతో సమావేశమైన ఆయన భవిష్యత్ కార్యాచరణ పై వారికి స్పష్టంగా వివరించారు. రాజంపేటలో ఇప్పటికే బల నిరూపణలు చేసిన ఆయన ఇంకా ఎన్నికల బరిలోకి దిగేందుకు అన్ని అస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నారు. రాజంపేట టిడిపి అభ్యర్థిగా సుగవాసి బాలసుబ్రమణ్యంను ఎంపిక చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన ఎట్టి పరిస్థితుల్లోనూ రాజంపేట నుండి బరిలోకి దిగుతానని, టిడిపి తరఫున బరిలోకి దిగేందుకు ఆసక్తి చూపిస్తున్నామని, అలా కానీ పక్షంలో స్వతంత్ర అభ్యర్థిగా ఆయన పోటీ చెసి రాజంపేటతో పాటు రైల్వే కోడూరు, తిరుపతి, కడప నియోజకవర్గాల్లో కూడా తన సత్తా ఏంటో చూపుతానని బత్యాల తన అనుచరుల వద్ద విషయాన్ని తెలియజేశారు. బుధవారం నాడు రాజంపేటలో కూడా టిడిపి జెండాతోనే ఆయన విస్తృతంగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారాలతో అసలు రాజంపేటలో ఏం జరుగుతుందో అర్థం కాక కార్యకర్తలు ఎటువైపు వెళ్ళాలో తెలియక మదన పడుతున్నారు. మొత్తానికి బత్యాల మాత్రం రాజంపేట బరిలో ఉండడం ఖాయమనే సంకేతాలు వెలువడుతున్నాయి.

# అందరితో కలసి విజయం సాధిస్తాం - చమర్తి



రాజంపేట మేజర్‌న్యూస్: పార్టీ గెలుపుకై నాయకులను సమన్వయ పరుస్తు తేదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు నియోజకవర్గంలోని పలు మండలాల్లో సుడిగాలి పర్యటన చేశారు. బుధవారం రాజంపేట నియోజకవర్గం,సిద్ధవటం మండలంలోని మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ దశరథ నాయుడు నివాసం నందు మండల పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డితో కలిసి మండల నాయకులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా జగన్ రాజు మాట్లాడుతూ పార్టీ గెలుపునకై సమిష్టిగా కృషి చేయాలని టిడిపి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. సిద్ధవటం మండలం నందు సుడిగాలి పర్యటన చేస్తూ స్వయంగా పలువురు టిడిపి సీనియర్ నాయకుల స్వగృహాల నందు కలవడం జరిగినది.వారిలో ముఖ్యంగా మాజీ ఎంపీటీసీ కాడె శ్రీనివాసుల నాయుడు, మాజీ ఎంపీపీ శ్రీరాములు నాయుడు, మాజీ సర్పంచ్ సంజీవ రాయుడు, జె.సుబ్బారెడ్డిలను కలుస్తూ ఒకరిని ఒకరికి సమన్వయం చేస్తూ,ఎన్నికల నిర్వహణ,పార్టీ అభివృద్ధికి పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. పార్టీ ఆదేశాలను తప్పక పాటించాలని, ఎన్డీఏ కూటమి పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, కష్టకాలంలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకీ రాబోయే రోజుల్లో తగిన గుర్తింపు ఉంటుందని జగన్ మోహన్ రాజు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి, పుత్తా రామచంద్రయ్య, సిద్ధవటం మండల పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి,మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ దశరథ నాయుడు, యువ నాయకులు రాజేష్ నాయుడు, జంగాలపల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు చంద్ర, సీనియర్ నాయకులు పిచ్చిరెడ్డి, హరినాథ్ రెడ్డి, శివారెడ్డి, శరత్ రెడ్డి గంగిరెడ్డి, కిషోర్ రెడ్డి, సుబ్బారెడ్డి, బోడిచెర్ల శ్రీనివాసులు, ఎల్లయ్య యాదవ్, మైనారిటీ నాయకులు రంతూ, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుగవాసిని గెలిపించండి - చమర్తి




రాజంపేట, మేజర్‌న్యూస్: ఎన్‌డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజుతో కలిసి బుధవారం ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈడిగ పాలెం నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి మ్యానిఫెస్టో కరపత్రాలు

మిగతా 4 లో






## 20 సంవత్సరాలుగా ఉపవాసం ఉండే పేదలకు
# సహకరిస్తున్న అతిక షేక్ షఫీ సాహెబ్



పీలేరు మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా నియోజకవర్గం కేంద్రమైన పీలేరు పట్టణంలో ఉన్న అతికా షఫీ సాహెబ్ గత 20 సంవత్సరాలుగా రంజాన్ నెలలో ఉపవాసాలు ఉండే పేదలకు తెల్లవారి జామున సాయంత్రం సమయంలో పుష్టి కరమైన ఆహారాన్ని అక్సా మసీదులో విందు భోజనం అందిస్తున్నారు. ఈ ప్రక్రియ రంజాన్ మాసం ప్రారంభం నుండి రంజాన్ మాసం ముగిసే వరకు పుష్టికరమైన ఆహారాన్ని ఉపవాసం ఉన్న వారికి దీక్ష విరమించి ఎంతమంది అయినా హాజరైన వారందరికీ ఆహారాన్ని అందిస్తు న్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన అతిక షఫీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. తాను సంపాదించిన సొమ్ములో కొంత భాగం అక్స మసీదుకు ప్రార్థనల కోసం వచ్చే వారందరికీ దేవుని పేరిట ఉచిత అన్నదానం చేస్తు టారు. తాను సంపాదించిన సొమ్ములో ముస్లింల షరియత్ ప్రకారం పేదలకు డబ్బుతో పాటు కొత్త దుస్తులు కూడా పంపిణీ చేస్తుంటారు. ఈ సందర్భంగా షఫీను ప్రశ్నించగా పేదలకు సహాయం చేయటంలో ఉండే ఆనందం మరొకటి లేదన్నారు.

### జయహో బిసి ప్రొద్దుటూరు అసెంబ్లీ కో-ఆర్డినేటర్‌గా
# సుంకర వేణుగోపాల్ నియామకం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక తెలుగు దేశంపార్టీ రాష్ట్ర బిసి కార్యదర్శిగా పలు కార్య క్రమాలలో చురుకుగా పాల్గొంటూ, పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్ళి బలోపేతం చేస్తున్న సేవలను గుర్తించిన తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కమిటీ జయహో బిసి ప్రొద్దుటూరు అసెం బ్లీ కో-ఆర్డినేటర్‌గా సుంకర వేణు గోపాల్ నియ మించారు. అధినేత చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడుకి, జోన్-5 ఇన్చార్జ్ నరసింహులు కు సుంకర వేణు గోపాల్ హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతూ నియో జకవర్గంలో తెలుగుదేశంపార్టీ జెండా ఖచ్చితంగా ఎగురవేస్తామని తెలిపారు.

# దళిత గ్రామాల అభివృద్ధికి అండగా జేబీపీ
## రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సురేంద్రారెడ్డి



వీరబల్లి, మేజర్ న్యూస్ దళిత గ్రామాల అభివృద్ధికి అండగా జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఉంటుం దని రాజంపేట జేబీపీ అసెంబ్లీ అభ్యర్థి సురేంద్రారెడ్డి పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా గుర్రప్పగారిపల్లి పంచాయతీలోని బెజవాడ హరిజనవాడ, మాదిరెడ్డి గారిపల్లి హరిజనవాడలలో గడప గడప తిరిగి బిజెపి "కోట"గుర్తుపై మీ ఓటును వేసి తమను బలపర్చాలని కోరారు. నిత్యం బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే సేవకుడు జేబీపీ పార్టీ వ్యవస్థాపకుడు శ్రావణ్ కుమార్ పేరు వింటేనే పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నా రన్నారు. బెజవాడ హరిజన వాడలో నీటి సమస్య ఎక్కువగా ఉన్నది అని తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కుతున్న ప్రభు త్వాలు అనంతరం వారిని, విస్మరించడం దుర్మార్గం. దళితులను కేవలం ఓటు బ్యాం కుగా చూస్తూ కులాల కుంపట్లు రగల్చి పబ్బం గడుపుకునే స్వార్థ నాయకులకు ఓటు ద్వార బుద్ది చెప్పే సమయం ఆసన్నమైంది అన్నారు.

# వేపూరికోటలో పోలీసులు కవాతు



ములకలచెరువు ,మేజర్ న్యూస్, ఏప్రిల్10: ములకలచెరువు మండలం లోని వేపూరి కోట, పత్తికోట, దేవులచెరువు గ్రామ వీధులలో బుధవారం ఎస్సై తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఎస్ఎస్బి బలగా లతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లా డుతూ రాబోయే ఎన్నికల సందర్భంగా గ్రామాలలో చిన్న చిన్న విషయాలకే మనస్పర్ధలు పెంచుకొని,గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని గ్రామాలలో అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనబడిన ఎటువంటి విషయాలైనా తమ దృష్టికి తీసుకు రావాలని ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మనోహర్,విజయ్ కుమార్, నరసింహులు, రామిరెడ్డి నాయక్, ఎస్ఎస్బి సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే పవిత్ర రమజాన్



జమ్మలమడుగు మేజర్ న్యూస్ :ప్రపంచంలోని ముస్లింల పవిత్ర పండుగ అయిన రంజాన్ పండుగ గురువారం నిర్వహించడం జరుగు తుందని జమ్మలమడుగు జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా షాదిక్ పాషా ఖాద్రి మరియు మదరసా యే రియాజుల్ ఉలూమ్ ప్రిన్సిపల్ ముఫ్తీ షేక్ అహమ్మద్ సయీద్ సంయుక్తంగా పేర్కొ న్నారు. బుధవారం వారు విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ రంజాన్ పండుగ పవిత్ర నమాజు పట్టణంలోని పెన్నానది ఒడ్డున గలపురాతన షాహి ఈద్గా మైదానంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నమాజుకు పట్టణంలోని మరియు పట్టణ పరిధిలోని ముస్లిం సోదరులు చిన్నారులు ప్రతి ఒక్కరూ కచ్చితంగా 9 గంటల సమయానికి చేరుకోవాలని సూచించారు. మొదటగా సలాత్ పఠించడం అనంతరం ఖుద్బా చదవడం తరువాత కచ్చితంగా 09:30 గంటలకు రం జాన్ పండుగ నమాజు నిర్వహించడంజరుగుతుందని, సమయా భావం లేకుండా ప్రతి ఒక్కరూ నమాజుకు అరగంట ముందు గానే చేరుకొని పవిత్ర నమాజు ఆచరించాలని సూచించారు. నమాజ్ అనంతరం సలాం ఆలపించి, ఆ తర్వాత ప్రత్యేక దువా పఠించి ప్రార్థించడం జరుగుతుందని తెలిపారు.

# శ్రీ హనుమ సమేత సీతా రామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట



చెన్నూరు మేజర్ న్యూస్ మండలంలోని శివాలపల్లె హరిజన వాడలో నూతనంగా నిర్మించిన శ్రీ గణపతి హనుమ సమేత సీతా రామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గురువారం నుండి శనివారం వరకు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గురువారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ,పుణ్య వాచనం, ఋత్విక్రరణం, కంకణ దారణ, అఖండ దీపస్థాపనం, కలశ పూజలు,అలాగే సాయంత్రం నాలుగు గంటల నుండి జలాధివాసం,దీక్ష హెూమం, నవగ్రహ జపాలు,మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగం పురోహితులచే నిర్వహించబడతాయని తెలిపారు.శుక్రవారం ఉదయం 7 గంటలకు ప్రాతఃకాల పూజ, యంత్రములకు రుద్రాభిషేకములు,9 గంటల నుండి గణపతి హెూమము, నవగ్రహ హెూమము, వాస్తు హెూమము,శ్రీ సూక్తం హెూమము, నిర్వహించబడతా యన్నారు. 11 గంటలకు ప్రతిష్టా విగ్రహాలకు మహాస్నపన కార్యక్రమము అనంతరం మధ్యాహ్నం మూడు గంటల నుండి విగ్రహాల గ్రామోత్సవ కార్య క్రమం జరుగుతుందని సాయంత్రం 6 గంటలకు ధాన్యాతివాసం, పుష్పాది వాసం, షయాదివాసం, జరుపబడుతుందని తదుపరి మంగళ హారతి తీర్థ ప్రసాదాలు ఉంటాయని తెలిపారు.13 తేదీన శనివారం ఉదయం 7 గంట లకు గర్త పూజ, యంత్ర ప్రతిష్ట,తదుపరి 8 గంటల పది నిమిషాల నుండి శిఖర కలశ ప్రతిష్ట,శ్రీ సీతా రామలక్ష్మణ, హనుమ విగ్రహ ప్రతిష్ట జరుప బడునని 10 గంటలకు ప్రాణ ప్రతిష్ట సర్వదర్శనం పూర్ణాహుతి,10 గంటలు నుండి శ్రీ సీతారామ కళ్యాణము జరుపబడతాయని అలాగే మధ్యాహ్నం 12:30 గంటలకు అన్న దాన కార్యక్రమం నిర్వహించ బడతాయని కమిటీ సభ్యులు తెలిపారు.గ్రామ ప్రజలు భక్తాదులెల్లరు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ సీతారామ లక్ష్మణ కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# ఎన్నికల విధుల నుంచి హెూంగార్డులను మినహాయించాలి
## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: 2019 తర్వాత కడప జిల్లాలో నియమించబడ్డ హెూమ్ గార్డులను ఇతర జిల్లాలకు బదిలీ చేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం జగన్ ప్రతిపక్షములో వున్న పుడు ఆయనకు ప్రైవేట్ సెక్యూరిటీగా వున్నవారిని, వారి దగ్గర పనిచేసిన వారందరినీ కడప జిల్లాలో హెూమ్ గార్డులుగా నియమిం చారని. ఎన్నికల విధులలో వారిని నియమిస్తే పోలింగ్ సజావుగా సాగేందుకు ఆటంకం కలగవచ్చునని అన్నారు. వారు అధికారు లను తప్పుదారి పట్టించే అవకాశం ఉంటుందని, అలాగే విషయాలను వైస్సార్సీపీ నాయకులకు చేరవేసే అవకాశం ఉందని అన్నారు. వీరిని ఇతర జిల్లాలకు పంపాలని లేకుంటే ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి లేఖ ద్వారా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

### టమోటా మార్కెట్ యార్డుకు
# మహర్దశను తీసుకువస్తాం
## - వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్



మదనపల్లె, మేజర్ న్యూస్ : మదనపల్లె టమోటా మార్కెట్ యార్డులో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తామని మదనపల్లె వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.బుధవారం ఆయన మార్కెట్ యార్డులో వైసిపి నాయకులతో కలిసి పర్యటించి కమిషన్ ఏజెంట్లు,మండి యజమానులు రైతులు,కూలీలను కలుసు కోవడం జరిగింది. అలాగే యార్డులో నెలకొన్న సమస్యలను తెలుసుకొన్నారు.అలాగే రైతుల ఇబ్బందులపై ఆరా తీసారు. రానున్నది జగనన్న ప్రభుత్వమేనని,రైతుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.అలాగే ఫుడ్ ప్రోసేసింగ్ యూనిట్ మరియు కోల్డ్ స్టోరేజీ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.వైయస్ఆర్సిపి రైతులు,పేద,బడుగ,బలహీన వర్గాల అభివృద్ధికి పెద్ద పీట వేయడం జరుగుతుందని వెల్లడించారు.కావున త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి,ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు,ఎంపీ అభ్యర్థిగా మిథున్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటా చలపతి, రఘునాథ్ రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తారు విందు



సుండుపల్లి మేజర్ న్యూస్ సుండుపల్లెలో ముస్లిం సోదరులకు భారీ ఇఫ్తారు విందును బిగ్ మార్ట్ యాజమాన్యం మంగళవారం ఏర్పాటు చేశారు ముఖ్య అతిథులుగా రాజంపేట నియోజకవర్గం నాయ కులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి ముస్లిం సోదరులకు వారి సంప్రదాయబద్దంగా ఇఫ్తార్ విందును వడ్డించారు మైనారిటీ నాయకులు పెద్దలు రహీంబాష, ఖాదర్ బాష, కోఅప్షన్ ఖలీమ్ భాష,మైనార్టీ యువత తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరులు ఐకమత్యంగా పోరాడాలి
## రాష్ట్ర అధ్యక్షుడు ఇడగొట్టు నాగేశ్వరరావు



సుండుపల్లి మేజర్ న్యూస్ : సుండుపల్లి మండలంలోని వడ్డెర కులస్తులందరూఐకమత్యంగా పోరా డాలని వడ్డెర యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇడగుట్టు నాగేశ్వ రావు పేర్కొన్నారు మండలంలోని చెరుకవాండ్లపల్లి, రాచంవాండ్లపల్లితో పాటు పలు గ్రామాలలో ఆయన పర్య టించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులు ఆయనని సాదరంగా ఆహ్వా నించారు. రాచంవాండ్లపల్లి గ్రామస్తులతో కలిసి మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలో అంతర్భాగంగా ఉన్నప్పుడు 20 సంవత్సరాలకు మునుపే ఇడగొట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ గ్రామానికి పాఠశాల మధ్యాహ్న భోజన పథ కాన్ని కలెక్టర్‌తో మాట్లాడి మంజూరు చేయించడం జరిగిన విషయాన్ని గ్రామస్తులు గుర్తు చేసుకొని నాగేశ్వరావుని మనస్ఫూర్తిగా అభినందనలు తెలియ జేశారు. ఉన్నత విద్య సమాజ సృహ, మంచి ఆలోచన పరులైన ఇడ గొట్టు నాగేశ్వరరావు నాయకత్వంలో మేము పని చేస్తామని, వారి ఆలోచన లను అనుగుణంగా, వారి సలహాలను స్వీకరించి మేము ముందుకు వెళ్తాము అని ఈ సందర్భంగా తెలియ జేశారు. వడ్డెరలంతా కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించ వచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు కార్యక్రమంలో దేరం గుల గురయ్య, జయన్న, రాచయ్య రమేష్ పాల్గొన్నారు.

# వైభవంగా బాలింతమ్మ తిరుణాల



కలసపాడు మేజర్ న్యూస్ :కలసపాడు మండలంలోని లింగా రెడ్డి పల్లెలో బాలింతమ్మ తిరునాళ అత్యంత వైభవంగా జరిగింది.చుట్టు పక్కల నుండి వచ్చిన గ్రామ ప్రజలు కోలాటం, బండలాగుడు పందేలు నిర్వహించారు. బండలాగుడు బహుమతులను లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి రామ కృష్ణారెడ్డి అందజేశారు. భక్తాదులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు.ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసారు.

## మహాప్రసాదంతో ముగిసిన శ్రీ పెద్ద పీరయ్య స్వామి ఆరాధన





బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్: శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వరముచే జన్మించిన శ్రీ సిద్ధయ్యస్వామి కుమారుడు శ్రీ పెద్ద పీరయ్య స్వాముల ఆరాధనోత్సవం మహా ప్రసాదంతో ముగిసినట్లు శ్రీ సిద్ధయ్య స్వామి మఠాధిపతులు, శిష్య బృందం పేర్కొన్నారు. వేలాదిగా భక్తులు విచ్చేసి ఆరాధనోత్సవములో పాల్గొన్నారు. 10న బుధవారం మధ్యాహ్నం భక్తులకు మహా ప్రసాద వినియోగం, మధ్యాహ్నం అశేష జనవాహిని మధ్య వృషభ రాజములతో బండలాగుడు పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీలోను మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామి రెడ్డి ప్రారంభించారు .గెలుపొందిన వృషభ రాజముల యజమానులకు ప్రథమ బహుమతి 100116, జడ్పిటిసి రామగోవిందరెడ్డి ద్వారా అంద జేస్తారు. రెండవ బహుమతి 70116, మూడవ బహుమతి 45116, నాల్గొవ బహుమతి 30,116, ఐదవ బహుమతి 15116 చొప్పున అందజేయడం జరిగిందని. శ్రీసిద్దయ్య స్వామి మఠాధిపతులు తెలిపారు. వీటితోపాటు 16 మనుముల గుండు ఎత్తు పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 2500, ద్వితీయ బహుమతి 2000, తృతీయ బహుమతి 1116 చొప్పున బహుమతులను అందజేశారు. భక్తులకు సర్వమత అన్నదాన సత్రం, యాదవ అన్నదాన సత్రం, వాసవి ఆర్య వైశ్య సత్రంతో పాటు విశ్వబ్రాహ్మణ సత్రము అందుబాటులో ఉంటుందని అన్నారు. శ్రీ సిద్దయ్య స్వామి మఠం అభివృద్ధికి సహాయం చేయదలచినవారు మఠం స్టేట్ బ్యాంకు, అకౌంట్‌కు దాతలు అమౌంటు నెం. 31753815520కు పంపించ గలరని, సిద్దయ్య స్వాములవారి మఠాధిపతులు, శిష్య బృందం కోరుతున్నారు.

### జిల్లా స్థాయి వైఎస్ఆర్ కబడ్డీ పోటీల

# విజేతలకు నగదు బహుమతి

వేముల. మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు మూడు రోజులుగా వేముల మండలం వైఎస్సార్సీపీ అధ్వర్యంలో ఉగాది పండగ సందర్భంగా అట్టహాసంగా చేపట్టిన జిల్లా స్థాయి వైఎస్ఆర్ కబడ్డీ టోర్నమెంట్ పోటీ లలో విజేతలుగా నిలిచిన ఇనగలూరు టీమ్స్‌కి వైఎస్సార్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డి, వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ నగదు బహుమతిలను బుదవారం ఉదయం అందించారు. వేముల మండలం వైఎస్సార్సీపీ అధ్వర్యంలో జిల్లా స్థాయి వైఎస్ఆర్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలను శనివారం నుంచి నిర్వహించారు. బుదవారం ఉదయం ఫైనల్‌లో ఇనగలూరు టీమ్,అలాగే వేముల టీమ్‌లు తలపడగ ఇనగలూరు టీమ్ విజేతగా నిలిచింది. వేముల టీమ్ రన్నర్ గా, రైల్వే కోడూరు టీమ్ థర్డ్ ప్లేస్ లో నిలిచింది ,కబడ్డీ పోటీలలో విజేత టీమ్‌కి 20 వేల రూపాయలు, రన్నర్ టీమ్ కి,10 వేలు,థర్డ్ టీమ్ కి 5 వేలు ను వేముల వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివ రెడ్డి, వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ నగదు



బహుమతిలను ఏర్పాటు చేశారు. వీటిని వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డి, వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి, వెంకట నారాయణ అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆటల పోటీలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహా రెడ్డి,కో ఆప్షన్ మండి మా పీర, దుగ్గన్నగారిపల్లి సర్పంచ్ చెన్న రెడ్డి, వేమ నారాయణ రెడ్డి, ఆర్గనైజర్ చల్లా సునీల్‌కుమార్, శివరెడ్డి, కొడాలి నాని, వెంకటేష్, హరి, ఇమ్ము, భరత్, సన్నీ ఉన్నారు.

# సిరాజుద్దీన్ సేవలు అమూల్యం

### వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి

పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: కడపజిల్లాలో సంఘమిత్ర అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి, గత నాలుగు దశాబ్దాలుగా సమాజంలోని వెనుకబడిన నిరుపేదలు, అభాగ్యులు, అనాథలు, వికలాంగులకు విశిష్ట సేవలు అందిస్తూ, సమాజహిత సేవా కార్యక్రమాలను చేపడుతున్న సిరాజుద్దీన్ సేవా స్ఫూర్తి అభినందనీయమని, ఆయనను ఆదర్శంగా తీసుకొని, పురప్రముఖులు అభాగ్యులను ఆదుకోవాలని వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పులివెందుల పట్టణం చిన్నన్న రూముల రోడ్డులోని భవిత దివ్యాంగుల స్కూల్లో సంఘమిత్ర సిరా జుద్దీన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు మాంసాహార పౌష్టికాహారాన్ని అందించారు. జిల్లాలోని భవిత పాఠశాలల్లో రంజాన్ సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న సిరాజుద్దీన్‌ని పులివెందుల భవిత స్కూల్ రిసోర్స్ ఉపాధ్యాయులు ప్రకాశమ్మ, స్వాతి అభినందిస్తూ ధన్య వాదాలు తెలిపారు.



కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యవర్గ సభ్యులు గంగయ్య, భవిత స్కూలు ప్రత్యేక ఉపాధ్యాయులు ప్రకాశమ్మ, స్వాతి, కేర్ టేకర్ అరుణ పాల్గొన్నారు.

# మండుటెండలో ఉపాధి హామీ పనులు

### సౌకర్యాలు కల్పించలేదని ఆవేదన



పోరుమామిళ్ల మేజర్ న్యూస్: ఉపాధి హామీ పనులు చేపడుతున్న పని ప్రదేశంలో కూలీలకు కనీస మౌలిక సౌకర్యాలు లేక మండుటెండలో పనులు చేస్తున్నారు. దీంతో, ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోరుమామిళ్ల మండలంలో 17 గ్రామపంచాయతీలో చెరువు పూడిక తీత, మట్టి రోడ్లు వేయుట, కందకాలు, వ్యవసాయ కాల్వపనుల పూడిక తీయుట, కొత్తగా మట్టి రోడ్ల నిర్మాణం వంటి పనులు జోరుగా సాగుతున్నాయి. పనులు చేపడుతున్న పని ప్రదేశంలో టెంట్, తాగునీరుతో పాటు ప్రథమ చికిత్స మెడికల్ కిట్టు, వేసవిలో మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. పని ప్రదేశంలో ఇటువంటి సౌకర్యం కల్పించలేదు. దీంతో ఉపాధి కూలీలు మండు టెండల్లోనే పనులు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో నీడ సౌకర్యం లేక ఉపాధి కూలీలు ఎండల్లో మండుతూ పనులు చేపడుతున్నారు. గతంలో పని ప్రదేశంలో టెంట్, మంచినీరు, ప్రథమ చికిత్స కిట్టుతో పాటు చిన్న పిల్లలను ఆడించడానికి ఆయా వంటి సౌకర్యాలను కల్పించేవారు .ప్రస్తుతం అటువంటి సౌకర్యాలు కల్పించలేదని పలువురు ఉపాధి కూలీలు అంటున్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో ఎండల్లో పనిచేస్తూ ఉపాధి కూలీలు వడదెబ్బకు గురయ్యే పరిస్థితి ఉందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు చేసేటప్పుడు ప్రమాదవశాత్తు పని ముట్లు తగిలి గాయాలైన వడదెబ్బకు గురైన వెంటనే మెడికల్ కిట్లు లేక ప్రథమ చికిత్స చేయించుకోలేని పరిస్థితి ఉందని ఉపాధి కూలీలు అంటున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పని ప్రదేశాలను సౌకర్యాలు కల్పించాలని మండలంలోని ఉపాధి కూలీలు కోరుతున్నారు.

# ఎన్నికల నియమావళిపై అవగాహన సదస్సు

పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎటువంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు ఏ ఒక్కరూ పాల్పడవద్దని పులివెందుల పట్టణంలోని చిన్నన్న రూముల వీధిలో బుధవారం స్థానిక నాయకులకు, ప్రజలకు ఏర్పాటు చేసిన ఎన్నికల నియమావళి అవగాహన సదస్సులో ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ సామాజిక మాధ్య మాలను వేదిక చేసుకుని వ్యక్తిగతంగా కానీ, రాజకీయంగా కానీ, విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారి మీద చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు కట్టుబడి పని చేయాలన్నారు. యాభై వేలకు మించి నగదు తీసుకు వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా నగదుకు సంబంధించిన పత్రాలు ఉండాలని లేని పక్షంలో ఆ నగదుని సీజ్ చేస్తా మన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా గొడవలు అల్లర్లకు ఎవరూ పాల్పడవద్దని అన్నారు. ఎలక్షన్‌కు సంబంధించి ర్యాలీలు, సమావేశాలు ఏర్పాటు చేసుకోదలిస్తే సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు, అధికారులకు సహకరించాలన్నారు. సార్వత్రిక ఎన్నికలు మే 13వ తేదీన జరగనున్న నేపథ్యంలో అక్కడి పోలింగ్ బూతులను పరిశీలించారు. ఎలక్షన్లు సజావుగా జరగడానికి భద్రతకు పరిసర ప్రాంతాలు అణువుగా ఉన్నాయా లేదా అన్న విషయంపై పోలింగ్ బూత్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సైకిల్ గుర్తుకు ఓటేసి ఆదరించండి

### దాసరిపల్లి జయచంద్రారెడ్డి

పెద్దతిప్పసముద్రం, మేజర్ న్యూస్, ఏప్రిల్10: పెద్దతిప్ప సముద్రం మండలం మద్దయ్యగారిపల్లి పంచాయతీలో బుధవారం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయ చంద్రారెడ్డి, జనసేన తంబళ్లపల్లి ఇంచార్జి పోతుల సాయినాథ్ విజయ సంకల్పయాత్ర నిర్వహించారు. తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు నాయ కులు ప్రజలు బాణసంచా పిలుస్తూ డప్పు వాయిద్యా లతో పూలు వెదజల్లుతూ భారీ ఎత్తున ఘన స్వాగతం అనంతరం శూలాల గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి తంబళ్లపల్లి ప్రజల మంచి జరగాలని తనకు విజయాన్ని చేకూర్చి పెట్టాలని అమ్మ వారిని ప్రార్థించారు. అనంతరం గ్రామంలో ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను బాబు షూరిటి భవిష్యత్తు గ్యారెంటీ పథకాల కరపత్రాలను ఓటర్లకు అందిస్తూ ఎమ్మెల్యేగా తనకు సైకిల్ గుర్తుపై మన ఉమ్మడి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం పువ్వు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



మద్దయ్యగారిపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, హరినాయుడు, వంశీధర్ నాయుడు, సురేంద్ర నాయుడు, సంపత్ కోట కిట్టన్న, జనసేన నాయకులు గణేష్, సోము, హరికృష్ణ, శేషాద్రి టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్



కలసపాడు. మేజర్ న్యూస్ . మండలంలో బుధవారం వైఎస్ఆర్సిపి మండల నాయకులు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల నాయకుడు అంకన గురువు రెడ్డి మాట్లాడుతూ ముస్లింలు ఐక్యతతోసోదర భావం కలిగి ఉండాలని తెలిపారు ముస్లిం సోదరుల కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు సుధా రామకృష్ణారెడ్డి నారాయణ చిత్తా రాజశేఖర్ రెడ్డి నారాయణ సుదర్శన్ పురుషోత్తం రెడ్డి అన్నా రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి దేవసాని శ్రీని వాస్ రెడ్డి వైఎస్ఆర్సిపి మండల లోని సర్పంచులు ఎంపీటీసీలు పులి వీరారెడ్డి పగిడి తామస్. ప్రభాకర్ బూతు కన్వీనర్లు ప్రజలు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీని గెలిపించండి



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓట్లేసి గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. వెల్లటూరు గ్రామంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో శ్రీ అంజని, నాగ మల్లారెడ్డి, పోతు సాంబశివారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, రెడ్డిపల్లి శివారెడ్డి, పోరెడ్డి సుబ్బారెడ్డి, గోపుల పురం వెంకటరామిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, చంటి రాజు, పరమేష్, అయ్యవారు, సురేంద్ర, రాఘవేంద్ర, మిషన్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మా అన్నకు మీ మద్దతు పలకండి



రాజంపేట మేజర్‌న్యూస్ : రాజంపేట నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం గెలుపు కోసం ఆయన సోదరుడు సువాసి ప్రసాద్ బాబు పలువురు నాయకులను కలిసి మద్దతు కోరారు.ఇదులో భాగంగా బుధవారం రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలంలో రాజంపేట ఎంఎల్ఏ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు, ఆర్టీసీ జోనల్ మాజీ చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడును మర్యాద పూర్వకంగా కలిసిన ఆయన మద్దతు కోరారు. నందలూరు పట్టణంలోని వాసుదేవయ్య, రామసుబ్బాన్నను, అలాగే నందలూరు మండలం రాచపల్లెలో కొండూరు శ్రీనివాస రాజు, గాదిరాజు మనోజ్ కుమార్ రాజు, కొండూరు బాబు, కొండూరు కళ్యాణ్ వర్మ, శివ శంకర్ రాజు, రవిలను పలు మండలాల్లోని నాయకులను మర్యాద పూర్వకంగా కలిసి వారి మద్దతు కోరి ఎన్డీఏ కూటమి గెలుపు కోసం సహకరించాల్సిందిగా అభ్యర్థించారు.

## వైకాపా పాలనలో

### మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. ప్రైవేటు వ్యక్తుల స్థలాలతోపాటు ప్రభుత్వ భూములు వారి సొంతం చేసుకున్నారని మండిపడ్డారు, వారు చెప్పినట్టు నడుచుకున్న అధికా రులకు తిప్పలు తప్పవని అన్నారు. అధికారంలోకి వచ్చీ రాగానే చంద్రబాబు ప్రజావేదికను కూల్చారని, అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను కూలదోసిన వైసీపీకి ఓట్లేస్తారా అని ప్రశ్నించారు. టిడిపికి అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పురంధేశ్వరి వ్యాఖ్యలు వక్రీకరించడం వైకాపా కుటిలనీతికి నిదర్శనం

### ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా వెల్లడి



మదనపల్లె,మేజర్‌న్యూస్ : ఓటమి భయంతోనే వైసీపీ పార్టీ నాయకులు ఫేక్ వీడియోలు సృష్టించి పురందరేశ్వరిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా ఆరోపించారు.వైకాపా అసత్య ఆరోపణలపై తెదేపా కూటమి అభ్యర్థి షాజహాన్ బాషా మండిపడ్డారు.ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా పార్టీ నాయకులు కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారు.లక్ష కోట్ల నుండీ రెండు లక్షల కోట్లు సంపాదించడమే లక్ష్యంగా ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారన్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడిన మాటలను వక్రీకరించి చూపించి ముస్లిం మైనార్టీ రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు చూపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.నిజానికి పురందేశ్వరి ముస్లిం మైనార్టీల పట్ల చిత్తశుద్ధితో ఉందన్నారు.ఇన్నాళ్లూ అధికారంలో ఉన్న వైకాపా మైనార్టీల కోసం ఏం చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు.ఏ వేదికగా అయినా వీటిపై చర్చించడానికి తాను సిద్ధంగా ఉన్నాట్లు స్పష్టం చేశారు.ఇన్నేళ్ల చరిత్రలో ఎన్నడూ జరగనంతగా వైకాపా ప్రభుత్వంలో మైనార్టీలకు అన్యాయం జరిగిందన్నారు.గతంలో మదనపల్లెలో పనిచేసిన ఒక డీఎస్పీ ద్వారా అన్యాయంగా వక్ఫ్ ఆస్తులని అన్యాక్రాంతం చేశారన్నారు.చంద్రబాబు నాయుడు మచ్చ లేని మనిషి అని రాష్ట్ర అభివృద్ధి తనతోనే సాధ్యమవుతుందన్నారు.వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఒక మసీదు వేదికగా బీజేపీపై తప్పుడు ప్రచారం చేశారని తనపై ఎన్నికల కమీషన్ చర్యలు తీసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ ఎస్.ఎం.రఫీ,జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత,ఎస్సి,ఎస్టీ సెల్ నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాకు ఓటమి భయం

### ఫేక్ న్యూస్‌తో దుష్ప్రచారం సిగ్గుచేటు
### టిడిపి నేత మహమ్మద్ షబ్బీర్



వేంపల్లె, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటమి పట్టుకుందని, అందుకు ఫేక్ న్యూస్ ల ద్వారా దుష్ప్రచారానికి పాల్పడుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఫోటో తో ఒక ఫేక్ న్యూస్ సృష్టించి రాష్ట్ర వ్యాప్తంగా దుష్ప్రచారం చేస్తోందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా ఓటమి ఖాయమని తెలిసి.. ఇలాంటి వాటికి పాల్పడ్డడం సిగ్గు చేటన్నారు. టిడిపి నుంచి ముస్లింలకు దూరం చేసేందుకు పన్నాగమన్నారు. కానీ ఎప్పటికీ అలా జరగదన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ముస్లింలపై దాడులు, మైనార్టీ సంక్షేమ కార్యక్రమాల రద్దు, వక్ఫ్ ఆస్తుల కబ్జాలు వైకాపా హయాంలో జరిగాయన్నారు. మైనార్టీలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసింది టిడిపి ప్రభుత్వం మాత్రమేనన్నారు. రంజాన్ తోఫా, ఇమామ్, మౌజన్ లకు గౌరవవేతనం, మసీదు మరమ్మతుల కోసం నిధులు, శ్మశాన ప్రహరీ గోడలు, షాదిఖాన నిర్మాణం, విదేశీ విద్యకు రూ.15 లక్షలు సబ్సిడీ రుణాలు, లాంటి అనేక కార్యక్రమాలు టిడిపి ప్రభుత్వం చేపట్టిందన్నారు. వైకాపా ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకుల వేధింపులు తట్టుకోలేక ముస్లిం సోదరులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. మైనారిటీల పేరుతో తప్పుడు వార్తలు ప్రసారం చేస్తే ఒరిగేదేమి లేదన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాను ఓడించి గద్దె దించేందుకు మైనారిటీలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాబకష్, మహమ్మద్, ఇలియాస్, షరీఫ్, పీరా, ఫయాజ్ తదితర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## సుగవాసిని గెలిపించండి - చమర్తి

### మొదటిపేజీ తరువాయి

పంపిణీ చేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సుగవాసి మాట్లాడుతూ రాజంపేటలో వైద్య కళాశాల తీసుకువస్తానని, అన్నమయ్య డ్యాం పునర్నిర్మాణం చేస్తామని, గతంలో ఆగుతున్న రైళ్లను తిరిగి ఆగేటట్లు చూస్తామని, ట్రాఫిక్ సమస్యలను నియంత్రించి రోడ్లు వెడల్పు చేస్తామని, పట్టణంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.అనంతరం పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూపేష్ ఆధ్వర్యంలో పలువురు ఎన్డీఏ కూటమిలో చేరిక



జమ్మలమడుగు. మేజర్‌న్యూస్: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డు (నాగుల కట్టలో) పలువురికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు బుధవారం కడప తెలుగుదేశం పార్టీ (ఎన్డీయే కూటమి) పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సమచిత స్థానం కల్పిస్తానని పాత కొత్త కలయికను కలుపుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను పార్లమెంట్ అభ్యర్థిగా, కమలం గుర్తుకు ఓటు వేసి మా బాబాయ్ ఆదినారాయణ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పేద బడుగు బలహీన వర్గాల కోసం వారి అభివృద్ధిని ద్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. ఎన్డీఏ కూటమిలో రాష్ట్రము దేశ భవిష్యత్తు అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ బాల పుల్లారెడ్డి,తెలుగుదేశం, బిజెపి, జనసేన,పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన వైఎస్ఆర్సిపి ప్రభుత్వంతోనే సాధ్యం

### రాజుగుంటలో అడుగడుగునా ప్రజానీరాజనం

చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాజు గుంట పంచాయతీ ఈశాన్య గ్రామమైన చింతలలికా నుండి ఎమ్మెల్యే కొరముట్ల ప్రచారాన్ని ప్రారంభించారు స్థానిక మండల నాయకులు చెవ్వు శ్రీనివాసులు రెడ్డి ఎల్వి మోహన్ రెడ్డి హాజరు కావడం జరిగింది చింతచిలికా గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన కార్యక్రమాలు వివరిస్తూ ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకుల పర్యవేక్షణలో ఎమ్మెల్యే కొరముట్లకు అఖండ స్వాగతం లభించింది ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా బాంధవుడు ప్రజల పాలిట అనునిత్యం బాగుండాలని కోరుకునే నాయకుడు ఆపదలో ఆదుకుంటున్న ఆత్మ బంధువు రైతు భరోసా ప్రవేశపెట్టి రైతులకు సకాలంలో రుణాలు అందిస్తున్న వ్యక్తి ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి ఎందరోకో ఆరోగ్య ప్రదాత పేదవారు చదువుకోవాలని ఆకాంక్షించి కుటుంబంలో ఒక్కరి కి అమ్మ ఒడి వేయించి విద్యా విధానాన్ని ప్రోత్సహిస్తున్న విద్యా దాత ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఓసీలలో కూడా పేదవారిని గుర్తించి వారందరికీ నేనున్నాను అని కాపు నేస్తమాతో మొదలుకొని వైఎస్ఆర్ చేయూత నుంచి ఈ బీసీ నేస్తం వరకు ప్రతి సంవత్సరం వారి అకౌంట్లో జమ చేసి లక్షాధికారులు చేస్తూ తను ఒక అన్నయ్యగా మామయ్య గా ప్రజలకు ఆరాధ్యుడైనాడు అలాంటి వ్యక్తిని 2024వ సంవత్సరంలో జరిగే ఎన్నికలలో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు జగన్ జగన్ అంటూ రాజుగుంటలో ప్రజలు నినాదాలతో మారి మ్రోగిపోయింది ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ చెవు శ్రీనివాసరెడ్డి



వైసీపీ మండల సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి స్థానిక నాయకులు చిట్వేలు ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి కోడూరు కాంగ్రెస్ నాయకులు సాయి కిషోర్ రెడ్డి అంబటి మురళి మలిశెట్టి వెంకటరమణ ఎన్ ఆర్ కిషోర్ కుమార్ మాదినేని కనకరాజా స్టేట్ డైరెక్టర్ గుంటి వేదవ్యాస్ యువ నాయకుడు భాస్కర్ రెడ్డి రాజు కుంట సచివాలయ కన్వీనర్ నాన బాల నారాయణ మాదినేని మల్లికార్జున పసల ప్రసాద్ మాదినేని కోదండరామయ్య తదితరులు పాల్గొన్నారు

### రాజకీయ ప్రయోజనాల కోసం కాదు...

# రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు



రాజంపేట మేజర్ న్యూస్ : రాష్ట్రంలో రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఈ పొత్తు పెట్టుకోవడం జరిగిందని బిజెపి రాజం పేట అసెంబ్లీ ఎన్నికలు ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. బుధవారం ఆయన స్వగృహంలో జరిగిన సమా వేశంలో బిజెపి జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఈ పొత్తు పెట్టుకోవడం జరిగిందని రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా అవినీతి అరాచక ఆర్థిక విధ్వంసక పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డిని సాగనంపడానికి బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీల పొత్తుగా ఏర్పడి ప్రజల మధ్యకు పోవడం జరుగుతుందని ప్రజలందరూ కూడా ఈ ప్రభుత్వాన్ని సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని వారు అన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని ముఖ్యంగా రాయలసీమ లాంటి ప్రాంతంలో రైతులు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డ్రిప్ ఇరిగేషన్ కి సంబంధించిన ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చిన పాపాన పోలేదని రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు వేటిని పూర్తి చేయలేదు, ఎక్కడ వేసినాటివి అక్కడే ఉన్నాయి రైతులకు గత తుఫాన్లు నష్టపోయిన వారికి ఇంత వరకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించలేదు అని వారు విమర్శించారు. గంగా యమునా సరస్వతి నదుల సంగమమే మాదిరిగానే నేడు రాష్ట్రంలో బిజెపి టిడిపి జనసేన పవిత్ర కూటమిగా ఏర్పడి రాష్ట్ర ప్రయోజనాల కోసంగా ఈ సైకో ముఖ్యమంత్రిని ఇంటికి సాగనంపడా నికి కలిసికట్టుగా పనిచేయడం జరుగుతుందని ప్రజలం దరూ ఈ కూటమిని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని ఎన్నికల ముందర ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒకటి నెరవేర్చక పోగా కేవలం బటన్ నొక్కడం డప్పు కొట్టుకోవడం చేయడమే తప్ప ఎలాంటి అభివృద్ధి మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని, నిస్సంకోచంగా మళ్లీ ప్రజలు ముందుకు వ్యాన్‌లో వచ్చి ఓట్లు అడుగుతున్నారని ఏం చేశారని ఓట్లు వేయాలని ఈ సందర్భంగా వారు విమర్శించారు. అనంతరం రాజంపేటకు చెందిన యువకులు రవికుమార్ వారి మిత్రబృందం పార్టీలో చేరడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా కార్యదర్శి పీ మస్తానయ్య, బిజెపి పట్టణ అధ్యక్షులు గోనవర్మ, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.హరిప్రసాద్, బిజెపి రైల్వే కోడూర్ అసెంబ్లీ కోకన్వీనర్ గాదెల శ్రీనివాసులు, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పి పాపయ్య, బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, బిజెపి మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణుప్రసాద్ రాజు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్‌కుమార్, జై చంద్రా రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలు చేసినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా

### ఎంపిపి శేఖర్ యాదవ్




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : తాను అక్రమాలు చేసినట్లు నిరూపిస్తే ఎంపిపి పదవికి రాజీనామా చేస్తానని ఎంపిపి శేఖర్ యాదవ్ తెలిపారు. కొత్తపల్లి సర్పంచ్ కొని రెడ్డి శివచంద్రారెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తాను అక్రమాలు చేసినట్లు ఆరోపిస్తున్నారని, వీటిని వారు నిరూపిస్తే తాను రాజీనామా చేసేందుకు సిద్ధమన్నారు. టిడిపి వారంతా కేవలం అసత్యాలే మాట్లాడతారని, చంద్రబాబు నాయుడు నుండి కార్యకర్త స్థాయి వరకు ఇదే పరిపాటి అన్నారు. చంద్రబాబు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా వుండి చేసింది ఏమీ లేదని, దీని నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ విధంగా అసత్యాలను నమ్ముకొని, ఎదుటివారిపై బురద జల్లే చర్యలు చేస్తున్నారని విమర్శించారు. వరదరాజులరెడ్డి సోములవారిపల్లెలో ఏమి అభివృద్ధి చేశారని కేవలం ఓట్లడిగే నైతికత తనకే వుందన్నారని ప్రశ్నించారు. ఈశ్వర రెడ్డి నగర్, పెన్నా నగర్ వాసులకు ఇళ్ల పట్టాలిచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి తనయుడికి కాక మరెవరికి ఇక్కడ ప్రజలు ఓట్లేస్తారన్నారు. కేవలం వైసీపీ పాలనలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సారథ్యంలోనే సోములవారిపల్లె పంచాయతీ అభివృద్ధి సాధ్యమైందని వివరించారు. ప్రజలకు కష్ట కాలంలో వరదరాజులరెడ్డి ఆయన వర్గీయులు ఏమయ్యారని ప్రశ్నించారు. ప్రజల మద్దతు ఎవరికనేది జూన్ 4వ తేదీన తేలనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా పుట్టాను గెలిపించండి

### 11వ వార్డులో ఇంటింటి ప్రచారం




ఖాజీపేట ( మైదుకూరు) మేజర్ న్యూస్: భావితరాల భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్‌ని గెలిపించాలని మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఎన్నికల ప్రచారంలో ఇంటి ఇంటికి తిరుగుతూ టిడిపి నాయకులు ప్రజలను అభ్యర్థించారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల కు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు టిడిపి సైకిల్ గుర్తుపై వేసి మైదుకూరు నియోజకవర్గంను అభివృద్ధి చేకుందామని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మాచనూరు సుబ్బారాయుడు, నూర్, సూర్య నారాయణ రెడ్డి(సూరి), వేణు గోపాల్, జియో అన్వర్ బాషా , వెంకటేష్, చిన్న, సందీప్ పాల్గొన్నారు.

# అప్రోచ్ రోడ్లను మరచిన హైవే అధికారులు

- సంవత్సరాలు గడుస్తున్నా గుర్తుకు రాని రోడ్లు
- యధావిధిగా టోల్ రుసుం వసూళ్లు
- పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం శూన్యం

కడప మేజర్ న్యూస్ : జాతీయ రహదారి ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా రోడ్డుకిరువైపులా ఏర్పాటు చేయాల్సిన అప్రోచ్‌రోడ్లను హైవే అధికారులు మరిచారు. జిల్లా పరిషత్ సమావేశాల్లో అనేకమార్లు ఉన్నతాధికారులు దృష్టికి హైవే సమస్యను తీసుకెళ్లినా సమస్య మాత్రం అలాగే ఉండిపోతోంది. ఆయా గ్రామాల్లో అప్రోచ్‌రోడ్డు లేకపోవడంతో వాహనదారులు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రమాదాలకు గురవుతున్నారు. కర్నూలు-కడప జాతీయ రహదారి ఇరువైపులా భద్రతా ఏర్పాట్లు చేయవలసి ఉండగా చేయకపోవడం హైవే అధికారులు నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం. అప్రోచ్‌రోడ్లు, వీధి దీపాలు లేక ఆయా గ్రామాల్లో ప్రమాదాలకు గురై అంగవైకల్యం, కుటుంబాలు వీధిన పడటం, కుటుంబాలకు ఆసరాగా ఉన్న వారిని కోల్పోవడం జరుగుతోంది. హైవే అధికారులు మాత్రం జాతీయ రహదారుల సంస్థకు అన్ని రకాల రోడ్లను పూర్తి చేసినట్లు నివేదికలు అందజేసి టోల్ వసూళ్లు మాత్రం అధిక సంఖ్యలో చేపడుతున్నారు. ముఖ్యంగా పుష్పగిరి మహాక్షేత్రంలో ప్రతినెల పౌర్ణమినాడు గిరిప్రదక్షిణ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు రావడం జరుగుతోంది. భక్తుల కోరిక మేరకు ఆర్టీసీ అధికారులు బస్సులు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. సొంత వాహనాలలో వచ్చే భక్తులకు అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో వ్యయప్రయాసలకు గురవుతున్నారు. చెన్నూరు వంతెన దాటిన తర్వాత వచ్చే అండర్‌పాసింగ్ నందు రాకపోకలు జరుగుతున్నప్పటికీ ఒకవైపున అప్రోచ్‌రోడ్డు లేకపోవడం కిలోమీటర్ల కొద్ది ప్రయాణం చేసి యూటర్న్ తీసుకోవలసి ఉంది. అరకిలోమీటరు అప్రోచ్‌రోడ్డు ఆంజనేయస్వామి గుడివైపు నుండి అప్రోచ్‌రోడ్డు ఏర్పాటు చేస్తే పుష్పగిరి గిరిప్రదక్షిణకు వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని శ్రీపుష్పగిరి తీర్థ క్షేత్ర ధర్మపరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యస్. సత్యభారవి తెలిపారు. అలాగే ఈ ఏటవాలు అప్రోచ్‌రోడ్డు ఏర్పాటు చేయడంతో పలురకాల ప్రమాదాలను నివరించవచ్చన్నారు. రాయలసీమ ఎక్స్‌ప్రెస్ హైవే అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు. మహా పుణ్యక్షేత్రమైన పుష్పగిరి గిరిప్రదక్షిణకు భక్తుల రద్దీ నానాటికి పెరగడంతో ముందస్తు ప్రమాదాల నివారణకు అడ్డుకట్ట వేసేందుకు ఈ ప్రోచ్‌రోడ్డే సరైన మార్గమని అన్నారు. ఇప్పటికైనా హైవే అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తికాని ఈ ప్రోచ్‌రోడ్డుని వెంటనే పూర్తి చేయాలని కోరారు.

# వైభవంగా బి.కొత్తకోటలో గంగ జాతర



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి.కొత్తకోట నగర పంచా యతీ, మండలంలోని పలు గ్రామాల్లో గంగ జాతర వేడుకలను బుధవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పలు ప్రాంతాల్లో వెలసిన గంగమ్మ అమ్మవారి ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి, గంగమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని జ్యోతి బస్టాండ్ సమీపంలో వెలసిన బావిలో శ్రీ గంగ భవాని అమ్మవారి ఆలయంలో ఆలయ ధర్మకర్త చింతల శంకరమూర్తి ఆధ్వర్యంలో గంగ భవాని జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో మహిళలు తరలివచ్చి, అమ్మవారికి పూజలు నిర్వహించి, మొక్కుబడులు తీర్చుకున్నారు. గంగ జాతర ఉత్సవాలలో భాగంగా పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

# శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు

### ఆకట్టుకున్న మెంతులు నాటకం,సాంస్కృతిక కార్యక్రమాలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె రచయితల సంఘము ఆధ్వర్యంలో శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలతో పాటు మ.ర.సం. 26వ వార్సికోత్సవాలను పురస్కరించుకొని మదనపల్లె పట్టణం, చిత్తూరు బస్టాండు, శ్రీబొంతల వారి కళ్యాణ మండపము నందు మంగళవారం సాయంత్రం వేడుకలు జరిగాయి. కూచిపూడి,లలిత గీతాలు, మురళీ గారి గానం, శివ తాండవ స్తోత్రం, కవితా పఠనం, గానం కొనసాగింది. పండుగ రోజు సాయంత్రం పంతులు మెంతులు నాటకం పెద్దలను, యువతను ఆకట్టుకోవడంతో పాటు మాతృభాషపై మమకారాన్ని చాటి చెప్పింది.దేశ భాషలందు తెలుగు లెస్స అన్న నానుడిని తల్లి దండ్రులు అనుసరించాలని మాతృభాషను ప్రేమించాలని పరభాష లను గౌరవించాలని చాటి చెప్పింది. పంతులు - మెంతులు నాటకానికి నటన, రచన, దర్శ కత్వం లింగాల యుగంధరాచారి అయితే పంతులుగా - డి. నాగభూషణ రావులు నటనలో జీవించారు. మ.ర.సం గౌరవ అధ్య క్షులు పురాణం త్యాగమూర్తి శర్మ,ప్రధాన కార్యదర్శి, కోశాధికారి లింగాల యుగంధ రాచారి, సహాయ కార్య దర్శి జి.రామ్మోహన్ నాయుడుల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన స్వీయ కవితా సమ్మేళనంలో పలు వురు పాల్గొని మాతృ భాషా మమకారాన్ని చాటి చెప్పారు. ఈ కార్య క్రమానికి దాతలు విశ్వ బ్రహ్మణ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ డాక్టర్ అప్పినపల్లి భాస్కరా చారి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు అన్నమయ్య జిల్లా మదనపల్లి యూనిట్ అధ్యక్షులు ధనలక్ష్మి, మునిగోపాలక్రిష్ణ, సి.ఎస్.దీపక్ కాలిఫోర్నియా, శరత్ బాబు,పిళ్ళై విద్యాసాగర్ సహాయ సహకారాలు అందజేశారు. ఈ సందర్భంగా లింగాల యుగంధరాచారి మాట్లాడుతూ మదనపల్లె రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగిన శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలతోపాటు మ.ర.సం. 26వ వార్సికోత్సవాన్ని జయప్రదం చేయడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కార్యక్రమానికి సహాయ సహకారాలు ఇచ్చిన దాతలకు శాలువ,జ్ఞాపికతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జ్ఞానోదయ పాఠశాల కరస్పాండెంట్ కామకోటి ప్రసాద్‌రావు, వెంకటేష్, కవులు, రచయితలు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను గౌరవించుకుందాం



వీరబల్లి మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత జాతి యావత్తు కు ఆదర్శప్రాయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఆయన కనపడనీయకుండా చేశారని పలు ప్రజా సంఘాలు ఆరోపణ చేస్తున్నాయి. ప్రస్తుతం ఆయనను గౌరవించుకోవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరి పైన ఉంది ఆయన రాజకీయ పార్టీలకు అతీతుడిగా చూడవలసిన అవసరం ఉంది కానీ కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు తమ ప్రచార ఆర్భాటాల కోసం ఆయన విగ్రహం కనబడకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది అంబేద్కర్ జయంతులను వర్ధంతులను ఆర్భాటంగా జరుపుకోవడం కాదు ఆయనకు రాజకీయతను అంటగట్టినప్పుడు స్పందించ వలసిన సంఘాలు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం విమర్శలకు తావిస్తుంది అంబేద్కర్ ఎందరికో ఆదర్శప్రాయుడు ఏ రాజకీయ పార్టీ నాయకులు గాని రాజకీయ పార్టీల కార్యకర్తలు కానీ ఆయనను అగౌరవ పరిచే విధం గా నిర్ణయాలు తీసుకోకూడదు. గౌరవించుకోవలసిన అవసరం ప్రతి రాజకీయ పార్టీ పైన ఉంది ఆయన విగ్రహానికి పూలమాలలు వేయడం వరకు మంచిదే కానీ ఆయన కనపడకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం చాలా దారుణమని అంబేద్కర్ అభిమానులు, సమాజ సేవకులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. వెంటనే ఆయన విగ్రహం కనబడకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది. ఆయన భారత దేశం లోనే ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన వారు కాదు కాబట్టి ఆయన విగ్రహం దగ్గర ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా ఉండాలి అని ఆయన అభిమానులు తీవ్రస్థాయిలో డిమాండ్ చేస్తున్నారు.

## అంధకారంలో ప్రధాన రహదారులు

పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పట్టణ పరిధిలోని ప్రధాన రహదారులలో వీధి దీపాలు అలంకార ప్రాయంగా ఉన్నాయని పులివెందుల పట్టణ ప్రజలు వాపోతున్నారు. పులివెందుల మున్సిపాలిటీ లోని అధికారులు ఇంటి వద్దకు వచ్చి అనేక రకాల పన్నులు కట్టించుకుంటున్నారని కానీ ప్రజల కోసం అవసరమైన పనులను చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని వీధి దీపాలు పార్నపల్లి బైపాస్ నుండి రాణితోపు వరకు ఒక వీధి దీపం కూడా వెలగడం లేదని, అలాగే కే. వెలమవారి పల్లెలోని ప్రధాన రహదారిలో కూడా వెలగడం లేదని అంటున్నారు. తెల్లవారుజామున వాకింగ్ పోయే మహిళలు, వృద్ధులు, యువకులు వీధి దీపాలు వెలగక పోవడం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొంటున్నారు. తమ సెల్ ఫోన్ లోని టార్చ్ వేసుకొని వాకింగ్ చేసుకుంటున్నామని అటు నుంచి ఏదైనా వాహనం వస్తే పొరపాటున చేతిలో టార్చ్ లైట్ లేకపోతే ప్రమాదానికి గురి అయ్యే అవకాశాలు ఉన్నాయంటున్నారు. కనుక వీధి దీపాలను వెలిగేలా చేయాలని మున్సిపల్ అధికారులను పట్టణ ప్రజలు కోరుతున్నారు. వాకింగ్ కోసం వెళ్లేవారు ఎక్కడ విషపురుగులు వస్తాయోనని భయాందోళనలతో వాకింగ్ కు వెళ్లాల్సి వస్తుందని అంటున్నారు. ఏది ఏమైనా పట్టణంలోని దీపాలు చాలా రోజుల నుంచి అలంకార ప్రాయంగానే ఉన్నాయని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వీటిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అన్ని రంగాల్లో రాణించినప్పుడే గుర్తింపు

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు**



వేంపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు పేర్కొన్నారు. బుధవారం డిగ్రీ కళాశాలలో క్రికెట్ లీగ్ మ్యాచ్ లో ఎంపికైన విద్యార్థి అహ్మద్ కిజర్ ను అభినందించారు. డిగ్రీ కళాశాలలో బిఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి హైదరాబాద్ క్రికెట్ లీగ్ మ్యాచ్ కి ఎంపిక కావడం హర్షణీయమని ప్రిన్సిపాల్ అన్నారు. అలాగే వ్యాయామ అధ్యాపకుడు బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ మీడియం ఫాస్ట్ బౌలర్ గా రానించి మే నెలలో జరిగే హైదరాబాద్ లీగ్ మ్యాచ్ ల్లో మైడెన్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు వెల్లడించారు. అత్యంత కీలక ప్రదర్శన కనబరచి జట్టు విజయానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అంతే కాకుండా కళాశాల గుర్తింపును తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, అధ్యాపకుడు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా పరిసరాలను పరిశీలించిన అర్బన్ సీఐ సుధాకర్ రెడ్డి



రాయచోటి, మేజర్‌న్యూస్ : రాయచోటి పట్టణం మాండవ్య నది ఒడ్డున ఉన్నటువంటి ఈద్గాలో జరగ బోవు ఈద్-ఉల్-ఫితర్ ( రంజాన్ ముగింపు) ప్రార్థనలకు వచ్చేటు వంటి ముస్లిం మైనార్టీ సోదరులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు అర్బన్ సీఐ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈద్గా వర్కింగ్ ప్రెసిడెంట్ బేపారి మహమ్మద్ ఖాన్‌తో కలిసి ఈద్గాను పరిశీలించి ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదరులకు పార్కింగ్ తదితరు ఏర్పాలను పరిశీలించారు. ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా సీఐ సుధాకర్ రెడ్డి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.అదే విధంగా పోలీసు సిబ్బందికి కూడా సహకరించి ప్రార్థనలు శాంతి యుతంగా జరిగేలా ముస్లిం సోదరులు సహకరించాలని సీఐ కోరారు. ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందడానికి ప్రతి ఒక్కరూ గొడుగులను వాడడం మంచిదని సూచించారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ రామచంద్రతో పాటు మైనార్టీ యువకులు పాల్గొన్నారు..

## జిల్లాస్థాయి వైఎస్ఆర్ కబడ్డీ పోటీల విజేతలకు నగదు బహుమతి అందజేత

**వేముల మండల కన్వీనర్,వేముల జెడ్పీటీసీ, వేముల ఎంపీపీ**



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలం లోని స్థానిక వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు గత మూడు రోజులుగా వేముల మండలం వైఎస్సార్సీపీ అధ్వర్యంలో ఉగాది పండగ సందర్భంగా అట్టహాసంగా చేపట్టిన జిల్లా స్థాయి వైఎస్ఆర్ కబడ్డీ టోర్నమెంట్ పోటీ లలో విజేతలుగా నిలిచిన ఇనగలూరు టీమ్స్ కి వైఎస్సార్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ లు నగదు బహుమతి లను బుదవారం ఉదయం అందించారు.వేముల మండలం వైఎస్సార్సీపీ అధ్వర్యంలో జిల్లా స్థాయి వైఎస్ఆర్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలను శనివారం నుంచి నిర్వహించారు.బుదవారం ఉదయం ఫైనల్ లో ఇనగలూరు టీమ్,అలాగే వేముల టీమ్ లు తలపడగ ఇనగలూరు టీమ్ విజేతగా నిలిచింది.వేముల టీమ్ రన్నర్ గా,రైల్వే కోడూరు టీమ్ థర్డ్ ప్లేస్ లో నిలిచింది ,కబడ్డీ పోటీలలో విజేత టీమ్ కి 20 వేల రూపాయలు,రన్నర్ టీమ్ కి,10 వేలు,థర్డ్ టీమ్ కి 5 వేలు ను వేముల వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ నగదు బహుమతి లను ఏర్పాటు చేశారు.వీటిని వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆటల పోటీలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,కో ఆప్షన్ మండి మా పీర,దుగ్గన్న గారి పల్లి సర్పంచ్ చెన్న రెడ్డి,వేమ నారాయణ రెడ్డి, ఆర్గనైజర్ లు చల్లా సునీల్ కుమార్, శివ రెడ్డి,కొడాలి నాని,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి తీవ్రత జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**

రాయచోటి, మేజర్‌న్యూస్ : వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని కలెక్టరేట్లో జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ బారిన పడకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ఏదైనా సమస్య ఉంటే కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08561-293006 కు ఫోన్ చేసి తెలపాలన్నారు. అలాగే అవసరమైన అత్యవసర సేవల కొరకు వివిధ శాఖల్లో టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విపరీతమైన జ్వరము, వడదెబ్బ కు గురైతే వెంటనే సంబంధిత పిహెచ్సి సిహెచ్ సిలకు వెళ్లి వైద్య సేవలు పొందాలన్నారు. వైద్య పరంగా అత్యవసర సేవల కొరకు 108కు ఫోన్ చేయాలన్నారు. వేసవిలో ఎక్కడైనా అగ్ని ప్రమాదాల సంభవిస్తే వెంటనే 101 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. త్రాగునీటి సమస్యల పరిష్కారానికి ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9032430230 కు ఫోన్ చేసి తెలపాలన్నారు. వేసవిలో ఎదుర్కొనే వ్యవసాయ, ఉద్యానవన, పశువులకు సంబంధించిన సమస్యలకు సంబంధిత ఆర్బికే కేంద్రాలను సంప్రదించవాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ల సమస్యలకు సంబంధించి సంబంధిత ఏఈ, డిఈలను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మసీదుకు విశ్వనాథరెడ్డి రూ.లక్ష విరాళం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పెద్ద మసీదుకు సంబంధించిన మత పెద్దలు మాబువల్లి ఆధ్వర్యంలో వైయస్సార్సీపి బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాదరెడ్డి లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. దాదాపు 800 సంవత్సరాలు చరిత్ర కలిగిన పెద్ద మసీదుకు మరమ్మత్తుల నిమిత్తం విశ్వనాథరెడ్డిని అడుగగా అందుకు సమ్మతించి ఒక లక్ష రూపాయలు విరాళమును ముస్లిం మత పెద్దలకు అందజేశారు. అడిగిన వెంటనే పెద్ద మనసు చేసుకొని పెద్ద మసీదు మరమ్మతులకు విరాళం ఇచ్చినందుకు ముస్లిం మతపెద్దలు విశ్వనాథ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా సెక్రెటరీ హబీబ్ భాషా, పెద్ద మసీద్ మౌజన్, రంతు బాషా గౌసల్ ఆజం, ఫర్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## స్పేస్ చాంపియన్ గా నిలిచిన శ్రీచైతన్య

**స్పేస్ టాప్ ఆస్టరిక్ విభాగంలో సత్తా చాటిన బాలికలు**



కడప, మేజర్‌న్యూస్: నగరంలోని శ్రీ చైతన్య బాలికల పాఠశాల అమెరికా నాసా స్పేస్ కాంటెస్ట్-2024లో చాంపియన్ గా నిలిచిందని ప్రిన్సిపాల్ నాగ లక్ష్మి వెల్లడించారు. బుధవారం ఆ పాఠశాల ఆవరణలో స్పేస్ టాప్ ఆస్టరిక్ విభాగంలో సత్తా చాటిన బాలికలను కడప ఎజిఎం రమణయ్య, ఆర్ఐ భాస్కర్, ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, అకాడమిక్ కోఆర్డినేటర్ రాజ్ గోపాల్, డీన్ శివప్రసాద్, సీ-ఇంఛార్జి గురుప్రసాద్ లు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దాదాపు 28 దేశాలకు చెందిన విద్యార్థులు ఈ కాంటెస్ట్ లో పాల్గొన్నారన్నారు. అందులో తమ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు స్పేస్ టాప్ ఆస్టరిక్ విభాగంలో టాప్ గా నిలిచారన్నారు. వరుసగా 11వ సారి తమ పాఠశాల చాంపియన్ గా నిలవడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని కాంటెస్ట్ లలో చాంపియన్ గా నిలిచేందుకు కృషి చేస్తామన్నారు. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని తమ పాఠశాల విద్యార్థినులు నిరుపించారన్నారు.

# కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యం

## - వైకాపా, టీడీపీ బిజెపి చేతిలో కీలుబొమ్మలు
## - కాంగ్రెస్ హయాంలోనే పులివెందులంతా అభివృద్ధి
## - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గం, కడప పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి తెలిపారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల తొలి నుంచి కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అన్నారు. 17 సార్లు జరిగిన ఎన్నికల్లో 13 సార్లు కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. పైడిపాళెం రిజర్వాయర్, లింగాల కెనాల్, గండికోట-సిబిఆర్ ఎత్తిపోతల, జెఎన్టీయూ, ట్రిపుల్ ఐటీ, అంతర్జాతీయ పశుపరిశోధన కేంద్రం, శిల్పారామం, భూగర్భడ్రైనేజీ, రింగ్ రోడ్డు, సిమెంటు రోడ్లు, కడప-పులివెందుల నాలుగు లైన్ల రోడ్డు కాంగ్రెస్ పాలనలోనే జరిగాయన్నారు. అలాగే జగన్ పాలనలో పులివెందుల అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందని విమర్శించారు. మద్యం ఏరులై పారుతుందని, జూదం, బెట్టింగులు విచ్చలవిడిగా సాగుతున్నాయని మండిపడ్డారు. బిజెపితో టిడిపిది ప్రత్యక్ష పొత్తు కాగా వైకాపాది పరోక్ష పొత్తు అన్నారు. ఈ పార్టీలు బిజెపి చేతిలో కీలుబొమ్మలని, కట్టుబానిసలన్నారు. ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకమైన పౌరసత్వ సవరణ బిల్లుకు టిడిపి, వైకాపా మద్దతు తెలిపారన్నారు. వీరు మద్దతు ఇవ్వకుండా ఉండింటే పౌరసత్వ సవరణ బిల్లు చట్ట రూపం దాల్చి ఉండేది కాదన్నారు. విభజన హామీలు అమలు చేయని బిజెపి రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. అటువంటి బిజెపితో వైకాపా, టీడీపీలు జత కట్టడం సిగ్గుచేటన్నారు. రానున్న ఎన్నికల్లో దుష్టచతుష్టయ పార్టీలను ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, ధ్రువకుమార్ రెడ్డి, రామకృష్ణ, బాబు, నరసింహారెడ్డి, ఉత్తన్న, అమర్నాథరెడ్డి, సుబ్బరాయుడు, వినయ్, శివ, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**12న షర్మిల పర్యటన..**

ఏపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి పర్యటన ఈనెల 12న ఉదయం 10.30 గంటలకు వేంపల్లెలో ప్రారంభమవుతుందని తులసిరెడ్డి అన్నారు. 12.30 గంటలకు వేముల, సాయంత్రం 4.30కు లింగాల, 5.30కు సింహాద్రిపురం, 6.00 గంటలకు పులివెందుల ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారన్నారు. ఆయనతో పాటు మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ నర్రెడ్డి సునితరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు తదితర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కమ్యూనిస్టు పార్టీల నాయకులు పాల్గొనున్నట్లు తెలిపారు.

**కళాజాతను ప్రారంభించిన తులసిరెడ్డి..**

కాంగ్రెస్ పార్టీ కళాజాతను స్థానిక వైఎస్ఆర్ సర్కిల్ వద్ద డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవశ్యకతను వివిధ కళా రూపాల్లో ప్రజలకు అర్థమయ్యే రూపంలో దాదాపు 30 మంది కళాకారులు పాల్గొని ప్రదర్శించారు. ఈ కళాజాతకు ప్రజల్లో నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జీ.శ్రీరాములు, కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు అన్వర్, ధ్రువ కుమార్ రెడ్డి, బద్రీ, రాజు, రఫీ, రవి తదితరులు పాల్గొన్నారు.

# నిర్భయంగా ఓటు వేయనిద్దాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం

## "ఓటరు చైతన్య" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్





చిట్వేలి మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం సి కందుల వారిపల్లి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ ఎన్నికల పర్వం దేశానికి గర్వం నినాదంతో పండుగ వాతావరణంలో మే 13న జిల్లాలో పోలింగ్ నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం. అందులో భాగంగా నేడు జిల్లా ఎస్పీతో కలిసి గ్రామాన్ని సందర్శించడం జరిగింది. మనసుల్లో ఎలాంటి అపోహలు, ఆందోళనలు ఉంచుకోకుండా స్వేచ్ఛగా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సి.కందుల వారి పల్లి గ్రామ పరిధిలోని సి.కందుల వారి పల్లి, తుమ్మ చెట్లపల్లి, రెడ్డివారి పల్లి, ఎస్టీ కాలనీ, రంపవారిపల్లి (హెచ్ డబ్ల్యూ), మిట్టపల్లి (హెచ్ డబ్ల్యూ)లో ఉన్న మొత్తం 1603 మంది ఓటర్లు ఎలాంటి అపోహలు, భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటును వేయాలన్నారు. పోలింగ్ ప్రక్రియను డేగ కళ్ళతో పరిశీలిస్తాం. సమస్యాత్మకంగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల్లో.. పోలింగ్ కేంద్రం లోపల, బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. మైక్రో అబ్జర్వర్లు ఉంటారు. ఏదైనా ఇబ్బంది ఏర్పడితే తెలుసుకునే సామర్థ్యం అధికారులకు ఉంది. ఎవరైనా ఎక్కడైనా ఓటర్లను ఆపితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఎవ్వరు ఎవ్వరికి భయపడాల్సిన అవసరం లేదు. నిర్భయంగా స్వేచ్ఛగా మీ ఓటు హక్కును వినియోగించుకోండి. ఏదైనా ఇబ్బంది ఏర్పడితే నేరుగా తనకు ఫోను లేదా మెసేజ్ ద్వారా సందేశం పంపవచ్చునని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ.... వివిధ గ్రామాలలో ప్రజలను కలిసి ఎలాంటి ఇబ్బంది, సంకోచం లేకుండా ఓటు వేసేందుకు పోలీస్ శాఖ పరంగా కృషి చేస్తున్నాం. గత అనుభవాలు, సంఘటనల ఆధారంగా కొన్ని పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించడం జరిగింది. గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతా చర్యలు తీసుకున్నాం. ప్రజలకు, ఓటర్లకు పోలీసు శాఖ అండగా ఉంటుంది. అందరూ సామరస్యంగా ఉండాలి. ఎలాంటి సంకోచం లేకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి. బైండోవర్ చేసామంటే వాళ్లు తప్పు చేసినట్లు కాదు. ఎలాంటి సంకోచాలు మనసులో ఉంచుకోవద్దు. మార్చి 19 న పోలీస్, కేంద్ర బలగాలతో ఇక్కడ మార్చ్ ఫాస్ట్ నిర్వహించాం. శాంతియుతంగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మీకు ఏవైనా ఇబ్బందులు వస్తే సీఐ, ఎస్ఐ నెంబర్లు అందుబాటులో ఉంచాం. సి.కందుల వారి పల్లి లో ఎలాంటి సంఘటనలు లేకుండా మంచి వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని ఎస్పీ కోరారు. కార్యక్రమంలో రాజంపేట ఆర్డీవో మోహన్ కుమార్, డీఎస్పీ చైతన్య, కోడూరు రిటర్నింగ్ అధికారి లీలారాణి ప్రసంగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వెలిబుచ్చిన సందేహాలకు కలెక్టర్ మరియు ఎస్పీలు సందేహా న్నివృత్తి చేశారు. అనంతరం కలెక్టర్, ఎస్పీలు సి. కందులవారిపల్లి లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. అలాగే కోడూరు నియోజకవర్గం పరిధిలోని బాలు పల్లె చెక్ పోస్ట్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. అక్కడి రిజిస్టర్లను పరిశీలించి, తనిఖీ చేస్తున్న విధానాన్ని, వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో భాగంగా ఏదైనా నగదును సీజ్ చేస్తే, తిరిగి ఆ నగదును వారు పొందడానికి సంబంధిత ధ్రువపత్రాలతో ఎవరిని సంప్రదించాలో స్పష్టంగా తెలియజేసి, సదరు నెంబర్లను ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, రెవెన్యూ పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ మద్యం కేసులో మహిళకు ఏడాది జైలు శిక్ష

రైల్వే కోడూరు, మేజర్ న్యూస్ : అనుమతి లేకుండా ప్రభుత్వ మద్యాన్ని రైల్వే కోడూరు సబ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా విక్రయించిన తాడి పెంచలమ్మ అనే మహిళకు ఏడాది జైలు శిక్ష , రూ.2 లక్షల జరిమానా విధిస్తూ రైల్వే కోడూరు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు న్యాయమూర్తి అంజనీ ప్రియదర్శిని బుధవారం తీర్పునిచ్చారు. చట్టం ప్రకారం ఎవరైనా అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తే జైలు శిక్షతో పాటు రూ.2 లక్షల జరిమానా చెల్లించాల్సి ఉంటుందన్నారు.

# జనసేన కార్యకర్తకు ఘనంగా నివాళులు

## కుటుంబానికి భరోసా ఇచ్చిన రాజంపేట నియోజకవర్గ నాయకులు కృష్ణ పార్థివ దేహం పై జనసేన జెండా



సిద్ధవటం, మేజర్‌న్యూస్: సిద్ధవటం మేజర్ గ్రామపంచాయతీలో ఎగువపేట నందు నివాసమున్న అతికారి తాజావలి (35) అనే జనసేన కార్య కర్త మృతి చెందిన విషయాన్ని పార్టీ కార్యకర్తలు రాజంపేట నియోజకవర్గ నాయకులు అతికారి కృష్ణకు తెలియజేయడంతో వారి కుటుంబానికి వెళ్లి కు టుంబ సభ్యులను ఓదార్చి మృతి చెందిన జనసేన కార్యకర్త తాజావలి పార్థివ దేహాన్ని ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్త మృతి చెందడం చాలా బాధాకరమని ,పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వచ్చారని, పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని పార్టీ పరంగా అన్ని విధాల వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం గ్రామ సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య, జనసేన నాయకులు చిన్న వెంకటయ్య, మండల అధ్యక్షులు రాజేష్ జిల్లా పరిషత్ హై స్కూల్ స్కూల్ కమిటీ చైర్మన్ మునిస్వామి జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాతృ, శిశు మరణాలను అరికట్టండి

## జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు



బద్వేలు మేజర్‌న్యూస్: బుధవారం బద్వేలు మండలము తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్యలో జరుగు ప్రధానమంత్రి మాతృత్వ అభయాన్ సురక్షిత ప్రోగ్రాంను అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు మాట్లాడుతూ మండలంలోని గర్భిణీ స్త్రీలు అందరికీ సరైన ఆరోగ్య పరీక్షలు వైద్య సేవలు అందించి మరియు ముఖ్యంగా కష్టతరమైనటువంటి గర్భిణీ స్త్రీలను గుర్తించి 102,108 వాహనము ఉపయోగించుకొని సరైన సమయంలో సరైన చికిత్సను అందించవలసినదిగా మెడికల్ ఆఫీసర్స్‌కు ఆదేశించారు. అదేవిధంగా వేసవిలో ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నందువలన వడదెబ్బపైన ప్రజలకు అవగాహన కల్పించి,ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు విలేజి హెల్త్ క్లినిక్ నందును, మరియు ఆరోగ్య కార్యకర్తలు దగ్గర, అందుబాటులో ఉంచవలసినదిగా వైద్యాధికారులకు, ఆరోగ్య సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం గాంధీనగర్‌లో జరుగు ఆరోగ్య సురక్ష కార్యక్రమము తనిఖీ చేసి సిబ్బందికి సరైన సలహాలు సూచనలు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.మల్లేష్, బద్వేలు పట్టణ ఆరోగ్య కేంద్రం కోటవీధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్, సౌమ్య, జిల్లా ఎపిడిమాలజిస్ట్ ఖజా వుద్దీన్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ వెంకట్ రెడ్డి, ఎంపీహెచ్ఓ కె.వి.ఎస్ ప్రసాద్,హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.చంద్రావతి విలేజి హెల్త్ క్లినిక్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయండి

## 14 తేదీన మండల ప్రజా ప్రతినిధులతో సర్వసభ్య సమావేశం

## సిద్దవటం మండలంలో సుడిగాలి పర్యటన

## తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజు

సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలం భాకరాపేట కమ్మ పాలెం, ఎస్ రాజంపేట, వంతాటిపల్లి, మూలపల్లి, మాధవరంగ్రామాల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాలతో పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన రాజు సుడిగాలి పర్యటన చేసి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కష్టసుఖాల్లో నిలబడ్డ వారికి అధిష్టానం తప్పకుండా తగిన గుర్తింపు ఉంటుందని, వైసిపి అరాచక పాలనలో తెలుగు తమ్ముళ్లు ఎంతో ఇబ్బంది పడ్డారని, తప్పుడు కేసులతో అరాచక పాలన సాగిందని, నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీ గుర్తిస్తుందని, గత ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే మేడ వెంకట మల్లికార్జున్ రెడ్డి వెంట వెళ్లిన కార్యకర్తలు అందరూ కూడా పార్టీలోకి రావాలని, పార్టీ మీకు అన్ని విధాల ఆదుకుంటుందని, కొత్త పాత తేడా లేకుండా అందరూ తెలుగు పార్టీ అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యం గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు తెలియజేశారు. మండలంలో ఉన్న అందరితో భేటీ కార్యక్రమాలు ఉంటాయని, ఏప్రిల్ 14వ తేదీన మండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సర్వసభ్య సమావేశం అభిప్రాయ సేకరణ తీసుకుంటామని, మండలంలో ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కృషి చేయాలని పార్టీ అన్ని విధాల మీకు అండదండలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రెసిడెంట్ దారపునేని శ్రీరాముల నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, మండల క్లస్టర్



ఇంచార్జ్ దశరథ రాయుడు, రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య, భాకరాపేట సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చెంచయ్య నాయుడు, రాజంపేట తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దారపునేని రాజా నాయుడు, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, మాచుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పిచ్చిరెడ్డి, పార్ల శ్రీనివాసులు జంగిటి రాజేంద్రప్రసాద్ తదితర మండల బూత్ కమిటీ సభ్యులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్న కొమ్మెర్ల మాజీ మండల అధ్యక్షులు వైసిపిలో చేరిక

## కండువా కప్పి ఆహ్వానించిన అవినాష్ రెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : నియోజవర్గ పరిధిలోని మైలవరం మండలం చిన్నకొమెర్ల గ్రామంలో మాజీ మండల అధ్యక్షులు నారాపురెడ్డి మోహన్ రెడ్డి (చిన్నకొమెర్ల మోహన్ రెడ్డి ) మరియు వారి అనుచరులు పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి గారి సమక్షంలో దాదాపుగా 100 కుటుంబాలు పైగా వైఎస్సార్సీపీ పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి వైఎస్ఆర్ పార్టీలో చేరామని అన్నారు వైఎస్ఆర్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసం పని చేస్తూ అంతే కాకుండా ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చే విధంగా పరిపాలన సాగిస్తుందని అన్నారు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రకారం ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చి పిలిచిందాలకు చేనేతలకు రైతు రుణమాఫీ డ్వాక్రా వంటి కార్యక్రమాలు. అమలు చేస్తామని హామీ ఇచ్చారని హామీ ప్రకారం రైతులు అందరూ ప్రజలు వైఎస్ఆర్ పార్టీ వెంట ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి రమేష్ యాదవ్. సంబటూరు ప్రసాద్ రెడ్డి .పెద్ద ఎత్తున వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలసి పనిచేస్తాం.. విజయం సాధిస్తాం

## కార్యకర్తలకు అండగా ఉంటాం.. కస్తూరి విశ్వనాథ నాయుడు

## అందరినీ కలుపుకుని పోతాం.. రూపానంద రెడ్డి

రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలోని తులసీ రామ్ కళ్యాణ్ మండపంలో జరిగిన ఆత్మీయ సమావేశం లో విశ్వనాథ నాయుడు మాట్లాడుతూ కలసి పనిచేసే కూటమి జనసేన పార్టీ అభ్యర్థిని గెలిపిస్తామని రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు కస్తూరి విశ్వనాథ నాయుడు తెలిపారు. కస్తూరి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని తులసి రామ్ కళ్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఏర్పాటు అయిన నాటి నుంచి కార్యకర్తలు, నాయకులు ఎన్నో ఆటుపోట్లకు గురయ్యారని తెలిపారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో కార్యకర్తలు అధికార వైసిపి ఆగడాలను ఎదుర్కొన్నారని తెలిపారు. నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలను వదులుకోలేమని సభ మూలకంగా తెలియజేశారు. తాను టిడిపి నుంచి బయటకు వెళ్లే ప్రసక్తి లేదని తెలిపారు. పార్టీకి పనిచేసిన వారిని పట్టించుకోకుండా ఉండే ప్రసక్తి ఉండదన్నారు. టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలను మరిచిపోయే ప్రసక్తి లేదని అందరినీ కలుపుకుని పోయి జనసేన పార్టీ అభ్యర్థిని గెలిపించే దిశగా పనిచేస్తామన్నారు. కస్తూరి విశ్వనాథ నాయుడు కుర్చీని లాక్కొని నేను అందలం ఎక్కాలన్న ఆలోచన లేదన్నారు. కస్తూరి సూచనలు, సలహాలు తీసుకుని ముందుకు పోతామన్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు కమిటీలు వేసుకొని ప్రచార యుద్ధాన్ని ముమ్మరం చేస్తామన్నారు. ఒక అడుగు వెనక్కి వేసి సీనియర్ నాయకులతో కలిసిమెలిసి పనిచేస్తామన్నారు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీలో కార్యకర్తలు నాయకులు మూకుమ్మడిగా పని



చేసే జనసేన పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ కూటమి అభ్యర్థిని గెలిపించే లక్ష్యంగా అందరూ పని టిడిపి కోసం పనిచేసిన కార్యకర్తలు నాయకర్తలు, నాయకులను మరచిపోవడం జరగదు అన్నారు. అందరినీ కలుపుకొని పోయి విజయం సాధిస్తామన్నారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ నాయకులు నాయుడురీరి రమణ, కమతం నాగరాజు యాదవ్, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు, టిడిపి నాయకులూ నీలకంటయ్య, కేకే చౌదరి, కొమ్మా శివ, పోకలమని, వెంకటేశ్వర రాజు, టిడిపి ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరదకు సోమాపురం గ్రామస్తుల మద్దతు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: రాబోవు ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డికి మద్దతు తెలిపిన సోమాపురం నాయకులు మాజీ సర్పంచ్ దొడ్డి చంద్ర నరసింహులు ,డిడ్డికుంట వేమ నారాయణ ,డీలర్ ఓబన్న,జీలేల పీరయ్య అనుచరులు మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ రాఘవ రెడ్డి, నంద్యాల కొండ రెడ్డి, మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర్ రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి. సోమాపురం సర్పంచ్ వెంకట సుబ్బన్న, వైస్ ప్రెసిడెంట్ గంగాధర్ రెడ్డి, గడ్డం ఈశ్వర్ రెడ్డి, గడ్డం సుబ్బారెడ్డి, గడ్డం సత్యం, యల్.వి రమణారెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, మద్దా వెంకటరమణారెడ్డి, కృష్ణారెడ్డి, తల్లు రమణ రెడ్డి, కొర్రపాడు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్దపీట



పెనగలూరు, మేజర్‌న్యూస్ : పెనగలూరు మండలం ఓబిలిలో సర్పంచ్ ఆరిఫ్ బాబు ఆధ్వర్యంలో టిడిపి మండల అధ్యక్షులు నారాయణరెడ్డి అధ్య క్షతన ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానందరెడ్డి, టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్, జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాస దీక్ష చేయడం ముస్లిం సోదరులకు అనవాయితీగా వస్తుందన్నారు. ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు దానధర్మాలు చేయుట విందులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఈ పండుగను ముస్లిం సోదరులు ఎంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని, టిడిపి ప్రభుత్వంలోనే మైనార్టీలకు పెద్దపీట వేశరనీ, రాబోయే ఎన్నికల్లో కూడా టిడిపి అధి కారంలోకి రావడం ఖాయమని, ప్రతి పేద ముస్లిం విద్యార్థి విదేశీ విద్యను కూడా సులువుగా అందుకునే అవకాశం టిడిపి ప్రభుత్వం కల్పిస్తుందని ఆయ న తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి జనసేన నాయకులు యానాదయ్య, శివయ్య నాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి, గొబ్బూరు హరి, శ్రీరాములు, విజయ భాస్కర్, నరేష్ పాల్గొన్నారు.

# పేదలకు అండ దండ కాంగ్రెస్ పార్టీ : ఎన్.డి. విజయ జ్యోతి

బద్వేల్ మేజర్‌న్యూస్ : కాసినాయన మండల పరిధిలోని ఉప్పులూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ జ్యోతి ఇంటింటి ప్రచారం చేపట్టారు. బుధవారం ఆమె ప్రచారం భాగంలో కొత్త ఉప్పులూరు రాజారెడ్డి. పాత ఉప్పలూరు రాజు ఆధ్వర్యంలో వైసిపి తెలుగుదేశం నుండి దాదాపు 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ జ్యోతి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి పేదలందరికీ అండ దండ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని గతంలో కూడా ఉండేదని ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోని కి రావలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ విషయం ప్రతి ఒక్కరు గమనించాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు మన రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చెప్పడంతో ప్రజల్లో ధైర్యం వచ్చింది అన్నారు ప్రతి పేద కుటుంబానికి 5 లక్షల ఇల్లు మంజూరు చేస్తుందని ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ వర్తిస్తుందని ఒక్కసారి నన్ను గెలిపించి చూపిస్తే ప్రతి గ్రామం అభివృద్ధి చేసేందుకు నా వంతు కృషి చేస్తానని ఆమె అన్నారు పేద ప్రజల కు సేవ చేసేందుకే మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరి పోటీ చేస్తున్నారని ఈ



యొక్క కాంగ్రెస్ పార్టీలో స్వార్ధ రాజకీయాలకు తావు లేదని ఆమె పేర్కొన్నారు ఉప్పులూరు గ్రామంలో ఆమెకు అపూర్వ స్పందన లభించింది ఏమంటా ఏపీ దళిత సమైక్య జిల్లా అధ్యక్షుడు రాజు కాంగ్రెస్ పార్టీ జిల్ల మైనార్టీ అధ్యక్షుడు అన్వర్ కలసపాడు మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు బి కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు గురప్ప బండి బాలసుబ్బయ్య రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాలను సంక్షోభంలోకి నెట్టిన ప్రభుత్వం

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: సంక్షేమ వసతి గృహాల మెస్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని జిఆర్ఎస్ వైఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి ఎం ఓబులేసు డిమాండ్ చేశారు ఆ కార్యాల యంలో ఆయన విలేకరుల మాట్లా డుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాలకు సెప్టెంబర్ నెల నుండి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం మెస్ బిల్లులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహించిందని మండిపడ్డారు సాంఘిక సంక్షేమ హాస్టల్ వార్డెన్లు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల ఊబిలో కూరకపోయారని వాపోయారు లక్షల రూపాయలు వడ్డీలకు తీసుకొని వచ్చి విద్యార్థు లకు సౌకర్యాలు అందిస్తు న్నారని గుర్తు చేశారు నెలల తరబడి సరుకులు అప్పులు ఇవ్వక విద్యా ర్థులకు నాణ్యమైన భోజనాల అందించలేక వార్డెన్లు అష్ట కష్టాలు పడుతున్నారని తక్షణ మే పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో జిఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా నాయకులు పవన్, తరుణ్, సురేష్, శ్రావణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దంతలూరు కృష్ణ జన్మదిన వేడుకలు

### దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్



వేంపల్లె, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సీపి నేత దంతలూరు కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అభిమానులు భారీ కేక్ కటింగ్ చేశారు. అనంతరం ఒకరినొకరు కేక్ తినుపించుకుని సంబ రాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి (దిల్మాంగే) మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు దంతలూరు కృష్ణ పుట్టిన రోజు వేడుకలను కార్యకర్తలు, అభిమానుల మధ్య నిర్వహించడం చాలా సంతోషం గా ఉందన్నారు. అలాగే సాయం అడిగిన వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేసే ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండా లని ఆ భగవంతుని ప్రార్థించారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భారతీ, వార్డు సభ్యుడు ముత్యాల ఆంజనేయులు, వైఎస్సార్‌సీపీ నాయకులు రామశేఖర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, అశోక్, లోకేష్ తదితర కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మురికి నీరు అరికట్టండి మహాప్రభో



సిద్ధవటం,మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన సిద్ధవటం బస్టాండ్ కూడలిలో వెలసిన గ్రామ దేవత గంగమ్మ గుడి వద్ద రోడ్డు మార్గాన ఎగువ ప్రాంతం నుండి కొంతమంది గృహాల నుండి మురికి నీరు రావడంతో అమ్మ వారి దర్శనానికి వచ్చిన భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మ అనుగ్రహం ఏమో కానీ మురికి నీరు వల్ల లార్వా ఉత్పత్తి చెంది విష జ్వరాలు సోకే ప్రమా దం ఉందని భక్తులు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మురికి నీరు ఉన్న ప్రాంతాన్ని బుధవారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రసాద్ రెడ్డి సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహాల్లో ఉండే నీరు రోడ్డు మార్గాన ఎవరు కూడా వదలకూడదని ఇకమీదట ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకుంటామని పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి అన్నారు.

## వెలుగు ఉదయ్ మోహన్ రెడ్డి సేవలు అమోఘం

### వెలుగు ఉదయ్ మోహన్ రెడ్డి సేవలు అమోఘం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా కితాబు




మదనపల్లె, మేజర్‌న్యూస్: వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి సేవలు అమోఘమని మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా కితాబునిచ్చారు. బుధవారం అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు పాఠ శాల, వృద్ధాశ్రమాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ వెలుగు సంస్థను ఏర్పాటు చేసి వృద్ధులకు, నిరాదరణకు గురైన చిన్నారులకు ప్రేమానురాగాలు పంచుతూ నిస్వార్థమైన సేవలు అంది స్తున్నారని కొనియాడారు. అంతేకాకుండా కరోనా మహమ్మారి విలయతాండ వం చేసిన రోజుల్లో ప్రజలకు నిత్యావసర సరుకులను నిరంతరం అందజేసి ఆదుకున్న గొప్ప వ్యక్తి ఉదయ్ మోహన్ రెడ్డి అన్నారు.ఆయన సేవలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకమన్నారు.వెలుగు సంస్థకు జాతీయస్థాయి గుర్తింపు రావడానికి వెనుక ఉదయ్ మోహన్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు.వెలుగు సంస్థ అభివృద్ధికి తనవంతు సహాయ,సహకారాలు అందజేస్తానని,వెలుగు సంస్థ కీర్తిని మరింత పెంచుతానని ఆయన హామీ ఇచ్చారు.

## ఐదుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

సిద్ధవటం, మేజర్‌న్యూస్: సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపం చాయతీ కడప-చెన్నై రహదారిలోని బాకరాపేట హెచ్పీసీఎల్ సమీపాన బుధ వారం పేకాట ఆడుతున్న 5 మంది వ్యక్తులను అరెస్ట్ చేసి వారి దగ్గర నుండి 10,500 నగదును స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు సిద్ధవటం ఎస్సై పెద్ద ఓబన్న తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండల పరిధిలో ఎవరైనా కూడా అసాంఘిక కార్యక్రమాలకు పాల్ప డితే ఎంతటి వారినైనా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ముస్లిం సోదరులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

### 16వ డివిజన్ ఇన్‌చార్జి నాగిరెడ్డి ప్రసాద్



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి సూచనల మేరకు నగరంలోని 16 డివిజన్ వైసిపి ఇన్చార్జి మామిళ్ళ పల్లె నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆ డివిజన్ లోని ముస్లిం మైనార్టీ సోదరులం దరికీ నిత్యావసర వస్తువుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గడపకూ జగనన్న నవరత్నాలు అందాయని చెప్పారు ఒక పక్క సంక్షేమం,మరో పక్క అభివృద్ధి లో ఏపిని సిఎం వైఎస్ జగన్ నెంబర్ వన్ స్థానం లో నడిపించారని చెప్పారు మైనారిటీలతో పాటు దళిత, బడుగు బలహీన వర్గాల ప్రజలు తమ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారని చెప్పారు రాబోయే 2024 ఎన్నికల్లో తమ పార్టీ విజయ ఢంకా మోగించి మళ్లీ అధికారంలోకి వచ్చి జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రెండోసారి సిఎం కాబోతు న్నారని చెప్పారు అంతే కాకుండా తమ ప్రజా నాయకుడు, కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి అత్యంత ప్రజాదరణతో మూడోసారి అఖండ విజయాన్ని సాధించింది హ్యాట్రిక్ కొట్టబోతున్నారని చెప్పారు ఎందుకంటే తమ డివిజన్ లో ఎక్కువ మంది దళితులు బహుజ నులతో పాటు ముస్లిం మైనార్టీలు ఉన్నారని చెప్పారు ముస్లిం సోదరులందరికి ప్రసాద్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో స్థానిక వైసిపి నాయకులు గయూబ్ సాబ్, మస్తాన్, చిట్టి బోయిన పాలకొం డయ్య, దండు ప్రసాద్ ,సిద్ధూ,16 వార్డు సభ్యులు మామిళ్ళ పల్లె కానగల సుబ్బరామయ్య తదిత రులు పాల్గొన్నారు

## కోడి పందెం ఆడుతున్న వారిని అరెస్ట్

ముద్దనూరు మేజర్‌న్యూస్ : మండలంలోని పెద్దదుద్యాల గ్రామంలో రాబడిన సమాచారం మేరకు సిఐ దస్తగిరి ఉత్తర్వుల మేరకు కోడిపందాలు ఆడుతున్న 10 మంది అరెస్ట్ చేసి వారి వద్ద నుండి నుండి 4 పుంజు కోళ్ళను, రూ.7,710నగదును స్వాధీన పరచుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు.

## ఎన్నికల ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించిన కలెక్టర్

### ప్రణాళిక బద్ధంగా ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ ప్రక్రియలను నిర్వహించాలి

రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ :శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రైల్వేకోడూరు నియోజకవర్గంకు సంబంధించి అనంతరాజుపేటలోని ఎన్నికల ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పరిశీలించారు . బుధవారం కోడూరు మండలం అనంతరాజుపేట నందలి ఉద్యానవన యూనివర్సిటీలో 127 - కోడూరు (ఎస్సీ) నియోజకవర్గానికి సంబంధించి తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్న ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూములను జిల్లా ఎస్పీ కృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఎన్నికల ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించిన కలెక్టర్ పోలింగ్ కేంద్రం రూట్ మ్యాపులు, వాహనాల పార్కింగ్ పక్కాగా రూపొందించుకోవాలని తెలిపారు . కోడూరు నియోజకవర్గానికి సంబంధించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళిక బద్ధంగా ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ ప్రక్రియలను నిర్వహించాలని కోడూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి మరియు సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా అక్కడ ఎన్ని స్ట్రాంగ్ రూములు ఉన్నాయి, పార్లమెంట్ మరియు అసెంబ్లీకి సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లో పిఎస్ నెంబర్లు వేశారా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు మేరకు స్ట్రాంగ్ రూములో అన్ని ఏర్పాటు పూర్తి చేశారా లేదా తదితర అంశాలపై కోడూరు రిటర్నింగ్ అధికారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నియోజక వర్గానికి సంబంధించి పార్లమెంట్ మరియు అసెంబ్లీకి విడివిడిగా పిఎస్ వారీగా మూడు స్ట్రాంగ్ రూములలో ఈవీఎంలను భద్రపరచడం జరుగుతుందని, అవసరాన్ని బట్టి మరొక గదిని కూడా సిద్ధం చేసుకుంటున్నామని ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుంటున్నట్లు రిటర్నింగ్ అధికారి లీలారాణి జిల్లా ఎన్నికల అధికారికి వివరించారు. అనంతరం వాహనాల పార్కింగ్ ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ విధులకు వచ్చిన అధికారులు సిబ్బంది వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేస్తారు, అలాగే పోలింగ్ కేంద్రాలకు తరలించాల్సిన బస్సులను ఏ విధంగా పార్కింగ్ చేస్తారు, బస్సులు లోపలికి వచ్చేటప్పుడు తిరిగి వెళ్లేటప్పుడు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా



పోలీస్ శాఖతో తగ్గిన విధంగా సమన్వయం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రం రూట్ మ్యాపులు, వాహనాల పార్కింగ్ పక్కాగా రూపొందించుకోవాన్నారు. అలాగే అక్కడ చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ కృష్ణారావు పోలీస్ అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. పోలింగ్ అనంతరం స్ట్రాంగ్ రూముకు తీసుకువచ్చిన ఈవీఎంలను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా స్వీకరించి, తిరిగి వాటిని తగిన భద్రతతో జిల్లా కేంద్రం రాయచోటి నందలి పర్మనెంట్ స్ట్రాంగ్ రూమునకు తరలించాలని కలెక్టర్ సూచించారు. డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ ప్రక్రియలను విజయవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఆర్డీవో మోహన్ కుమార్, డీఎస్పీ చైతన్య, కోడూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి లీలా రాణి, సంబంధిత తాసిల్దారులు, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## అంగరంగ వైభవంగా గ్రామదేవతకు బోనాలు



ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్ 10: ములకలచెరువు మండలం లోని పాతములకల చెరువు గ్రామం ఎస్సీ కాలనీలో ఉగాది పండుగను పురస్కరించుకొని మంగళవారం రాత్రి గ్రామ దేవతలకు ప్రత్యేక అలంకరణ చేసి గ్రామస్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. డప్పుల వాయిద్యాల మధ్య మహిళలు జ్యోతులు బాణాలు మోసారు. ఇలా అమ్మవారికి జ్యోతులు బాణాలు మోయడం వల్ల గ్రామాన్ని అమ్మవారు దుష్టశక్తుల నుండి కాపాడుతుందనే నమ్మకంతో ప్రతి ఏడాది ఉగాది పండుగ రోజు రాత్రి జ్యోతులు బోనాలు మోసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు. అదే విధంగా చౌడ సముద్రం గ్రామంలో బుధవారం రాత్రి గ్రామ దేవతకు జ్యోతులు బోనాలు మోసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంట బంధుమిత్రులతో సందడిగా మారాయి.. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## మీసేవ నిర్వాహకుల నిలువుదోపిడీ

పీలేరు మేజర్ న్యూస్ పీలేరు నియోజకవర్గంలోని మీసేవ నిర్వాహ కులు వినియోగదారుల నుండి నిలువు దోపిడీ చేస్తున్నారు. నిరుద్యోగ సమస్యను కొంతవరకు తీర్చుటకు ఏడు సంవత్స రాల మునుపు ఈ సేవ పేరుతో రెవిన్యూ ఇతర కార్యాలయాలకు వెళ్లకుండా ఈ సేవా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఐదు సంవత్సరాల మునుపు వీటిని మీసేవ కేంద్రాలుగా మార్పు




చేసినారు. ప్రస్తుత ప్రభుత్వం గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మీసేవ నిర్వాహకులు ధర్నాలు చేశారు. పాన్ కార్డు లామినేషన్ జిరాక్స్ ఆధార్ కార్డు లో పేరు మార్పు 1బి అడంగల్, ఈసీ నకలు, ఓటర్ ఐడీ కార్డు ఆన్లైన్ అప్లికేషన్లు, దస్తావేజున నకళ్ళు కొరకు, రేషన్ కార్డులలో మార్పు, కొత్తగా పెన్షన్లు మంజూరు కొరకు స్లాట్ బుకింగ్ చేసే వారి నుండి, ఇంటి మీటర్ల కొరకు దరఖాస్తులు, రకరకాల సేవలకై వచ్చేవారి నుండి నిలువు దోపిడీ చేస్తున్నారు ఎన్నికల కోడ్ వచ్చినప్పటినుండి సచివాలయాలు పనిచేయడం లేదు. దీనిని ఆసరాగా తీసుకొని మీసేవ కేంద్రాల్లో అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు. వీటిపై అజ్మా ఇష్యూ చేసేవారు లేరు. తక్షణమే కలెక్టర్ స్పందించాల్సి ఉంది.

## వడదెబ్బపై అవగాహన కల్పించాలి



కె.వి పల్లి మేజర్ న్యూస్ గ్రామస్థాయిలో పనిచేసే ఆరోగ్య సిబ్బంది వడదెబ్బపై ప్రజలందరికీ విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కొండయ్య ఆదేశించారు. కంభం వారి పల్లి మండలం జిల్లేళమంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మారెళ్ళ గ్రామంలో నిర్వహించిన కుటుంబ వైద్యుల విధానమును 104 వాహన సేవలుఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిరోజు తప్పకుండా వడదెబ్బపై ఆరోగ్య విద్య బోధించాలని ఆదేశించారు. అన్ని ముఖ్య ప్రదేశాలలో ఓ. ఆర్. యస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. 104 వాహన సేవలకు సంబంధించిన నివేదికలను పరిశీలిం చారు. గ్రామంలో నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాల సెషన్ ను తనిఖీ చేసి అర్హులైన గర్భవతులు మరియు చిన్న పిల్లలందరికీ తప్పనిసరిగా 100శాతం టీకాలు అందజేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి ఇంటి వద్దకు వెళ్లి పరిశీలించారు. కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కార్యాలయ సిబ్బంది బలరామరాజు, లక్ష్మీ నారాయణ, ఆరోగ్య కార్యకర్త శ్రీలత, ఆశా కార్యకర్తలు రత్న, రాధా పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూముల భద్రతా ఏర్పాట్లు చూడాలి

### కమీషనర్ జి ఎస్ ఎస్ ప్రవీణ్ చంద్

కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్: కమీషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఉదయం విజిట్ లో భాగంగా జనరల్ ఎలక్షన్స్ 2024 అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గలకు సంబంధించి జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు ఆర్వో అధికారులతో కలసి స్ట్రాంగ్ రూమ్స్ పీవో ఏపీవో అధికారులకు ఇచ్చే ట్రైనింగ్ సెంటర్లను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల కు లైటింగ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలనిసూచించారు. ఈవీఎం లు భద్రపరచు ఐరన్ రాక్స్ నందు పలు విధమైన మార్పులను చేయించి రేకులను సిద్ధం చేయాలని ఆర్.ఓ అధికారులకు చెప్పారు. స్ట్రాంగ్ రూముల ఉన్న సెంటర్లలో భద్రతాపరమైన చర్యలు తప్పని సరిగా తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికలకు సంబం ధించి ట్రైనింగ్ సందర్శించిన కమిషనర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి సంబంధించిన ట్రైనింగ్ రూములు ఇతర ఇన్ఫ ర్మేషన్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి ఒక్క మెటీరియల్ పెన్ డ్రైవ్ లో పొందుపరిచి అవసరమయ్యే వారికి అందించే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు ప్రతి ట్రైనింగ్ సెంటర్లో ఉన్న డిజిటల్ బోర్డ్స్ ద్వారా వారికి ఎన్నికల విధానం పై ట్రైనింగ్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ట్రైనింగ్ కి వచ్చిన ప్రతి ఒక్కరికి అటెండెన్స్, వివరాలను గూగుల్ స్ప్రెడ్ షీట్ లో పొందుపరచవలసిందిగా ఆర్వో అధికారులకు సూచనలను ఇచ్చారు.ట్రైనింగ్ జరిగే విధానాన్ని వీడియో రూపంలో చిత్రీకరించి పెన్ డ్రైవ్స్ నందు పొందుపరచాలని చెప్పారు ట్రైనింగ్ కొరకు వచ్చే అధికారులకు కావలసిన వసతులు, భోజనం ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రైనింగ్ సెంటర్లలో టాయిలెట్స్ ని పరిశీలించిన కమిషనర్ వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా చర్యలు చేపట్టాలని, ట్రైనింగ్ సెంటర్ నందు శానిటేషన్ పరమైన చర్యలు చేయించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంతాలకు సబందించి పురపాలక సంస్థ అధికారులకు చెప్పారు

## ఓ.టి.యస్ పేరుతో పేదలను మోసం చేసిన జగన్ ప్రభుత్వం

జమ్మలమడుగు మేజర్ న్యూస్ గత ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన ఇళ్లకు డాక్యుమెంట్లు ఇస్తామంటూ జగన్ ప్రభుత్వం ఒన్టైమ్ సెటిల్మెంట్ (ఓటీఎస్) విధానం కింద గ్రామాల్లో ఒక్కో ఇంటికి రూ.10,000, మునిసిపాలిటీల్లో ఒక్కో ఇంటికి రూ.15,000, కార్పొరేషన్లలో ఒక్కో ఇంటికి 20,000 రూపాయలు చొప్పున వసూలు చేసి పేద ప్రజలను మోసం చేశారని బిజెపి యస్సి మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు తెలిపారు. బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓటియస్ కింద ఒక్కసారి డబ్బు కడితే ఇల్లు లబ్ధిదారుల సొంతమైపోతుందని వారి పేరుపై డాక్యుమెంట్ ఇస్తామని దాన్ని అమ్ముకోవచ్చు లేదా తనఖా పెట్టుకుని బ్యాంకుల నుంచి లోన్లు కూడా తీసుకోవచ్చని నమ్మించారని తీరా వాటిని బ్యాంకుల్లో తనఖా పెట్టి లోను తీసుకుందామని వెళ్తే ఆ పత్రాలు చూసిన బ్యాంకు అధికారులు ఇవి పనికిరావంటూ వెనక్కి పంపేస్తున్నారు. నాన్ జ్యూడీషియల్ స్టాంపు పేపర్లపై ఎవరి ఫొటోలుగానీ, బొమ్మలుగానీ, డిజైన్లు గానీ, స్టాంపులు గానీ ఉండకూడదని, ఉంటే ఆ పత్రాలు చెల్లవని స్పష్టం చేస్తున్నారు. పైగా పంచాయతీ సెక్రటరీ అంటే గ్రూప్–4 అధికారి. రిజిస్ట్రేషన్ల చట్టం ప్రకారం సబ్ రిజిస్ట్రార్ గ్రూప్–2 అధికారి లేదా ఆ శాఖలో పనిచేస్తూ ప్రమోషన్పై సబ్ రిజిస్ట్రార్ అయిన అధికారి సంతకం పెడితేనే రిజిస్ట్రేషన్ చట్టబద్ధం అవుతుందని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ చట్టం చెబుతుంటే జగన్మోహన్ రెడ్డి మాత్రం ఇలాంటి చట్టాలు తనకు



వర్తించవన్నట్లు తన పబ్లిసిటీ పిచ్చితో ఇష్టానుశారంగా కుల, ఆదాయ,బర్త్,డెత్, ఇంటి స్థలం, పట్టాదారు పాస్ పుస్తకాలపై తన బొమ్మను ప్రచురించడంతో అవి ఎందుకు పనికిరాకుండా పొయ్యాయని ఓటియస్ పేరుతో 350 కోట్ల రూపాయలు కొల్లగొట్టిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని ఇలాంటి వ్యక్తి మళ్ళీ అధికారంలోకి వస్తే కట్టుబట్టలతో రాష్ట్రాన్ని వదలిపెట్టి వెళ్లే పరిస్థితి వస్తుందని ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి అభివృద్ధి జరగాలంటే యన్.డి.ఏ కూటమికీ మద్దతిచ్చి భాజపా జమ్మలమడుగు యం.యల్.ఏ అభ్యర్థి చదిపిరాల ఆది నారాయణ రెడ్డి మరియు టిడిపి కడప పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాల భూపేష్ సుబ్బారామి రెడ్డి గార్లకు ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుందవరం రాజు, బాబు, సుధాకర్, టీడీపీ నాయకులు భాస్కర్ కులాయప్ప, సునీల్ పాల్గొన్నారు

## అంధులకు, వృద్ధులకు అన్నదానం

పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని కచేరి రోడ్డు లో ఉన్న శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో వైకాపా నాయ కులు దంతులూరు కృష్ణ జన్మదిన వేడుకలను అభిమానుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం



గా జన్మదిన కేకును కట్ చేసి అందరికీ పంచి పట్టారు. అనంతరం ఆశ్రమంలోని అంధులకు, వృద్ధులకు బిర్యానీ ప్యాకెట్లను చిక్కని హరికుమార్, పఠాన్, విష్ణువర్ధన్ రెడ్డి, బాబా లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అన్న దంతలూరు కృష్ణ జన్మదిన సందర్భంగా ప్రతి ఏటా పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నామన్నారు. అందులో భాగంగా అంధులకు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మక ప్రదేశాలను కాపాడాలి

మదనపల్లె,మేజర్ న్యూస్ : బ్రహ్మంగారి చారిత్రాత్మక ప్రదేశాలు కాపాడే బాధ్యత ప్రభుత్వాలదేనని ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ అప్పనపల్లి భాస్కరాచారి డిమాండ్ చేశారు. నాలుగు వందల సంవత్సరాల క్రితమే భూత,భవిష్యత్,వర్తమానాలు గురించి ప్రపంచానికి చాటి చెప్పిన కలియుగ ప్రత్యక్షదైవం శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి బ్రహ్మం కాలజ్ఞానం రాసిన బనగానపల్లె,రవ్వలకొండ,క్షేత్రం యొక్క విశిష్టతని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన అవసరం నేటి ప్రభుత్వాలపై ఉందన్నారు. వీరబ్రహ్మేంద్ర స్వామి వారి భక్తులు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పిలుపు మేరకు అనేక మంది సంఘ నాయకులతో కలసి చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా భాస్కరాచారి మాట్లాడుతూ చారిత్రాత్మక ప్రదేశమైన రవ్వలకొండ అక్రమ మైనింగ్ వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పురావస్తు శాఖ ద్వారా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ట్యూటర్లకు పెండింగ్ వేతనాలివ్వాలి : డివైఎఫ్ఐ

బద్వేల్ మేజర్ న్యూస్ : జిల్లాలో బిసి హాస్టల్స్లో టూటర్లుగా పని చేసు_్తన్న వారికి సంవత్సరం నుండి పెండింగ్లో వున్న వేతనాలు ప్రభుత్వం విడుదల చేయాలని వారిని ఆదుకోవాలని భారత



ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. బుధవారం స్థానిక బద్వేలు పట్టణంలోని సుందరయ్య భవనం నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగ చిన్ని మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా బిసి సంక్షేమ హాస్టల్స్ నందు విద్యార్థులకు ఉదయం,సాయంత్రం పూట సబ్జెక్ట్ టీచర్లు విద్యార్థులకు ట్యూషన్ చెబుతున్నారు అన్నారు.ప్రభుత్వం ట్యూటర్లకు నెలకు 1500 చొప్పున ఒక్కొక సబ్జెక్ట్ టీచర్లుకు ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం,అధికారులు స్పందించి బి.సి.హాస్టల్సలలో పని చేస్తున్న ట్యూటార్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతున్నాం ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె. మస్తాన్,షరీఫ్ గంగనపల్లి నాగార్జున పాల్గొన్నారు

## పోలీసుల కవాతు

బద్వేలు మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఐపీఏస్ ఆదేశాల మేరకు బద్వేల్ పట్టణ సిఐ పి.యుగంధర్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం, సాయంత్రం బద్వేలు పట్టణ పరిధిలోని క్రిటికల్ పోలింగ్ స్టేషన్ ప్రదేశాలైన సుమిత్రా



నగర్, శివానగర్, కొండారెడ్డి నగర్, ఆంజనేయనగర్, కోటవీధి అబ్బరాతి వీధి, గాండ్ల వీధి, చెన్నంపల్లి బోవిల్లవారిపల్లి, చిన్న కేశంపల్లి విద్యానగర్లలో "సెంట్రల్ రిజర్వు పోలీస్ ఫోర్స్"( సిఆర్ పి ఎఫ్ ) కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.